బాలు గానం.. ప్రజల హృదయాల్లో పదిలం

గాన గంధర్వుడికి ఘన నివాళి

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: పద్మ విభూషణుడు, గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా ప్రజలు స్మృతులను స్మరించుకున్నారు. నెల్లూరు ఆదిత్యనగర్‌లోని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్కులోని ఆయన విగ్రహానికి కళాకారులు, గాయనీ గాయకులు, సాహితీవేత్తలు, చిన్నారులు పుష్పమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గాయనీ గాయకులు స్వర నీరాజనం సమర్పించారు. నృత్య కళాకారులు ప్రత్యేక నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. బాలు గానం చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటుందన్నారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ బి.రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, కోశాధికారి జి. శ్రీనివాసులు, సాంస్కృతిక కార్యదర్శి కళాంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పాటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.




బాలు విగ్రహానికి నివాళులర్పిస్తున్న 'వాకర్స్' సభ్యులు, చిన్నారి నృత్యకారిణులు.. మాజీ ఎమ్మెల్సీ విఠపు తదితరులు

నాలుగు కేంద్రాల్లో ఏపీటెట్

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లాలో నాలుగు కేంద్రాల్లో ఏపీ టెట్ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పీవీజే రామారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావలిలోని పీవీఆర్ విశ్వోదయ, రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, నెల్లూరులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, జొన్నవాడ రోడ్డులోని ఐయాన్ డిజిటల్ కేంద్రంలో ఈ పరీక్ష అక్టోబరు 3 నుంచి 21 వరకు జరుగుతుందన్నారు. అభ్యర్థులు వారికి కేటాయించిన కేంద్రాలకు అరగంట ముందుగా చేరుకోవాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్స్ వస్తువులను అనుమతించబోమని తెలిపారు. ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని సూచించారు. వివరాలకు 7893258325, 9441148062 నంబర్లను సంప్రదించాలన్నారు.

జ్వరం.. వణికిస్తోంది!

- రోజురోజుకు పెరుగుతున్న బాధితులు
- పిల్లల్లోనూ తీవ్రం, అతిసారం లక్షణాలు

● నెల్లూరుకు చెందిన సురేష్‌కు మూడు రోజుల కిందట చలి జ్వరం వచ్చింది. జలుబు, ఒంటి నొప్పులు కూడా మొదలయ్యాయి. ఆ తర్వాత వరుసగా ఆయన భార్య, అయిదేళ్ల కుమారుడు సైతం జ్వరం భారిన పడ్డారు. డెంగీ అని భయపడి.. ఆసుపత్రికి వెళ్లి పరీక్ష చేయించుకోగా.. నెగెటివ్ వచ్చింది. రక్త పరీక్షలు చేసి.. సాధారణ జ్వరమేనని వైద్యులు చెప్పారు.

● కందుకూరు ప్రాంతీయ వైద్యశాలలో రోజుకు సుమారుగా 400 -500 వరకు ఓపీ ఉండగా- వాటిలో 70-100 మంది చిన్నారులే ఉండటం గమనార్హం. వచ్చిన వారిలో ఎక్కువగా జ్వరం, జలుబు, దగ్గు, కాళ్లు, ఒళ్లు నొప్పులతో బాధపడేవారే ఉంటున్నారు. బాధిత చిన్నారులు, వారి తల్లిదండ్రులతో ఆసుపత్రి ప్రాంగణం కిటకిటలాడుతోంది.



చిన్నారులు, వారి తల్లిదండ్రులతో కిటకిటలాడుతున్న కందుకూరు ప్రాంతీయ వైద్యశాల

వెళ్లగానే... పరీక్షల మోత

ప్రస్తుతం జ్వరం విపరీతంగా వచ్చినా.. రెండు, మూడు రోజుల్లో తగ్గిపోతుందని వైద్యులు చెబుతున్నారు. సాధారణ మందులే సరిపోతాయని, ఆందోళన చెందాల్సిన పనిలేదని సూచిస్తున్నారు. మరోవైపు బాధితులు ఎక్కువ మంది ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తుండగా.. ముందుగా కొవిడ్ నిర్ధారణ, తర్వాత అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారు. దీని వల్ల ఒక్కొక్కరికి కనీసం రూ. 2 వేల నుంచి రూ. మూడు వేల వరకు నిర్ధారణ పరీక్షలకే ఖర్చవుతున్నాయి. వీటికి తోడు మరో రూ. 2వేలు మందులు అవుతున్నాయి.

ఈనాడు, నెల్లూరు

జిల్లాలో వైరల్ జ్వరాల బారినపడుతూ.. ఆసుపత్రుల బాట పడుతున్న వారి సంఖ్య వారం రోజుల్లో విపరీతంగా పెరిగింది. అలా వస్తున్న వారిలో ఎక్కువ మంది ఒకే రకమైన లక్షణాలు ఉంటున్నాయని వైద్యులు చెబుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకూ జ్వర పీడితుల సంఖ్య పెరుగుతోంది. బాధితులు 103 డిగ్రీలకు పైగా జ్వరం, చలి ఎక్కువగా ఉండటం, ఒంటి నొప్పులు, తలనొప్పి, జలుబు తదితరాలతో అవస్థలు పడుతున్నారు. కొందరిలో దగ్గు కూడా ఉంటోంది. కొవిడ్ లక్షణాలను తలపిస్తుండటంతో.. కొందరు దానికి సంబంధించిన పరీక్ష చేయించుకుంటుండగా.. ఎక్కువ మందిలో నెగెటివ్ వస్తోంది. కొద్ది మందిలో టైఫాయిడ్, డెంగీ పాజిటివ్ వస్తున్నాయి. ఎక్కువ మందికి సాధారణ వైరల్ జ్వరాలే ఉంటున్నాయి.

మరీ ఎక్కువగా..

నెల్లూరులోని పిల్లల ఆసుపత్రులకు నగరంతో పాటు జిల్లా నలుమూలల నుంచి భారీగా కేసులు వస్తున్నాయి. ఒక్కో ఆసుపత్రిలో రోజుకు కనీసం 50కిపైగా జ్వరాల కేసులే వస్తున్నాయి. 104 డిగ్రీల జ్వరంతో బాధపడుతున్న పిల్లలు కూడా ఉంటున్నారు. చేతులు, కాళ్లు చల్లగా ఉండటం, శరీరం, తల కాలిపోతుండటం ఎక్కువ మందిలో కనిపిస్తోంది. కొంత మంది పిల్లల్లో అతిసారం లక్షణాలు కనిపిస్తున్నాయని, ఇలాంటి వారి విషయంలో అప్రమత్తమైన వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. వారాంతాల్లో బయటకు వెళ్లిన సమయంలో ఏదో ఒకటి తినడం.. అక్కడే నీటిని తాగడం వల్ల.. ఎక్కువ మంది డయేరియా బారిన పడుతున్నారని పేర్కొంటున్నారు. బయట ఆహారం విషయంలో కట్టడి చేయాలని, సురక్షిత, కాచి చల్లార్చిన, శుభ్రమైన నీటినే తాగాలని సూచిస్తున్నారు.

ఇదీ పరిస్థితి!	2022	2023	2024 (ఆగస్టు వరకు)
టైఫాయిడ్	2,268	2,024	1257
మలేరియా	3	4	1
డెంగీ	148	116	26
సాధారణ జ్వరాలు	80,987	1,01,987	68,889

ఆందోళన వద్దు..

– డాక్టర్ పెంచలయ్య, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి

సాధారణ జ్వరాలే అధికంగా ఉంటున్నాయి. రెండు, మూడు రోజుల్లో తగ్గిపోతాయి. ఆసుపత్రులు, ఆర్ఎంపీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. సాధారణ జ్వరం వచ్చినా.. ప్లేట్‌లెట్స్ తగ్గడం మామూలే. జ్వరం తగ్గగానే.. అవి సాధారణ స్థితికి చేరుకుంటాయి. ప్రస్తుతం మేము ఇంటింటికీ వెళ్లి జ్వరం తీవ్రతపై అవగాహన కల్పిస్తున్నాం.

---

14 ఎర్రచందనం దుంగలు పట్టివేత

రాపూరు, న్యూస్‌టుడే: పెంచలకోన సమీపంలోని అడవుల్లో.. గోనుపల్లి అటవీ సిబ్బందితో కలిసి తిరుపతి టాస్క్‌ఫోర్సు సిబ్బంది దాడులు నిర్వహించారు. ఆ సందర్భంగా పొదల మాటున దాచిన 14 ఎర్రచందనం దుంగల్ని స్వాధీనం చేసుకుని తిరుపతికి తరలించారు. ద్విచక్రవాహనంతోపాటూ ఓ నిందితుడినీ అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వీటి విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉండొచ్చని స్థానిక అటవీశాఖ సిబ్బంది తెలిపారు. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

విలువల పాఠం.. పార్వతమ్మ

పలువురి నివాళి




పార్వతమ్మ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న వేమిరెడ్డి దంపతులు, మాగుంట శ్రీనివాసులురెడ్డిని పరామర్శిస్తున్న సోమిరెడ్డి

న్యూస్‌టుడే, సంగం, కావలి

మాగుంట పార్వతమ్మ.. సంపన్న కుటుంబంలో పుట్టినా.. విలువలు పాటిస్తూ జిల్లాలో తమదైన గుర్తింపు పొందారు. భర్త దివంగత సుబ్బరామిరెడ్డి వారసురాలిగా రాజకీయ ప్రవేశం చేసి.. అభివృద్ధికి పెద్దపీట వేశారు. ఆమె మృతి చెందారన్న వార్త జిల్లా వాసులను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆమె సేవలను స్మరించుకున్నారు.

రాజకీయ దిగ్గజం బెజవాడ గోపాల్‌రెడ్డి తమ్ముడు రామిరెడ్డి ఇంట 1947, జులై 24న పార్వతమ్మ జన్మించారు. పొణకా కనకమ్మ నెల్లూరు నగరంలో ఏర్పాటు చేసిన కస్తూర్బా విద్యాలయంలో విద్యాభ్యాసం చేశారు. మాగుంట సుబ్బరామిరెడ్డి సహధర్మచారిణిగా కుటుంబ ట్రస్టు ద్వారా జరిగే సేవా కార్యక్రమాలను సమర్థంగా పర్యవేక్షించారు. నక్సలైట్ల చేతిలో భర్త బలైన తర్వాత 1996లో ఒంగోలు పార్లమెంట్ సభ్యురాలిగా ఎంపికయ్యారు. భర్త ప్రారంభించిన సేవా కార్యక్రమాలను కొనసాగించారు.

కావలి నుంచి..

1952లో ఏర్పడిన కావలి నియోజకవర్గానికి ఇప్పటి వరకు 17సార్లు ఎన్నికలు జరిగాయి. పార్వతమ్మ 2004లో ఇక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత.. అంతకు ముందు ఇక్కడి నుంచి మహిళలు ఎవరూ శాసనసభ్యురాలిగా ఎన్నిక కాలేదు.

అభివృద్ధిలో మార్కు

కావలి పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చే సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణం చేపట్టారు. 2004-09లో రూ. 18 కోట్లతో పూర్తి చేయించారు. వెంగళరావునగర్‌లో రూ. 9.5 కోట్లతో సీసీరోడ్లు, కాలువలు నిర్మింపజేశారు. వెంగళరావు నగర్ ప్రధాన రహదారి విస్తరణకు కృషి చేశారు. ఇందుకు రూ. 1.5 కోట్ల వరకు మంజూరు చేయించారు. పట్టణ శివారు ఇందిరమ్మ కాలనీ, బుడంగుంటలో మోడల్ కాలనీలో ఈమె హయాంలోనే రూ. 20 కోట్లకుపైగా నిధులతో ఏర్పాటయ్యాయి. ట్రంకు రోడ్డు అభివృద్ధికి రూ. 2 కోట్లు మంజూరయ్యేలా చూశారు.

గృహ సంకల్పం!

- వచ్చే మార్చిలోగా పూర్తి చేసేందుకు ప్రణాళిక
- లబ్ధిదారులను భాగస్వామ్యం చేసేందుకు ప్రయత్నం

'నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు' పథకం పేరుతో వైకాపా ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరిదిద్దే పనిలో నిమగ్నమైంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం రూ. 1.80 లక్షలు ఇస్తుండగా- వైకాపా ప్రభుత్వం అవన్నీ తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంది. ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయడంలో విఫలమైంది. ఆప్షన్-3 ద్వారా గుత్తేదారులకు నిర్మాణ బాధ్యతను అప్పగించడం పేరిట.. వైకాపా నాయకులకు దోచిపెట్టారనే విమర్శలు ఉన్నాయి. ఫలితంగా జిల్లాలోని పలు లేఅవుట్లు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ప్రస్తుతం పీఎంఏవై పథకం కింద మంజూరైన పేదల ఇళ్లపై దృష్టి పెట్టింది.



కొండ్లపూడి సమీప లేఅవుట్‌లో అసంపూర్తిగా ఇళ్లు

న్యూస్‌టుడే, ఈనాడు, నెల్లూరు: బృందావనం

జిల్లాలోని నాలుగు డివిజన్ల పరిధిలో 983 లేఅవుట్లలో 98,750 మందికి గృహాలు మంజూరు చేశారు. ఇప్పటి వరకు 24,159 పూర్తి చేయగా- 13,125 ఆర్సీ స్థాయిలో ఉన్నాయి. మిగిలినవి వివిధ స్థాయిల్లో ఆగిపోయాయి. ప్రతి లేఅవుట్‌కు ఒక ఇన్‌ఛార్జిని నియమించారు. వారంతా అక్కడి సాధక బాధకాలను తెలుసుకుని కలెక్టర్‌కు నివేదించాలి. మొత్తం మీద ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా 2025 మార్చి నాటికి ఇళ్ల పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. 2025 మార్చిలోగా పూర్తి చేయకపోతే.. ఆర్థిక సాయం అందే పరిస్థితి ఉండదు. మార్చి తర్వాత పీఎంఏవై 2.0 అమలు చేస్తుండటంతో.. ప్రస్తుతం ఇచ్చే రూ. 1.80 లక్షలు నిలిచిపోనున్నాయి.

మన ఇల్లు- మన గౌరవం పేరుతో..

ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో పట్టణ పేదలకు గత ప్రభుత్వం సెంటు స్థలం కేటాయించింది. గ్రామీణ ప్రాంతంలో సెంటున్నర కేటాయించారు. ఇళ్లు పూర్తికాకపోతే నిధులకు అవరోధం ఏర్పడే అవకాశం ఉంది. దీంతో 'మన ఇల్లు-మన గౌరవం' పేరుతో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఈ నెల 28న జిల్లాలోని ప్రతి లేఅవుట్‌లో సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు.. లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పీఎంఏవై 1.0 కింద ఇళ్లు తీసుకున్న వారికి.. మళ్లీ కేటాయించే అవకాశం లేదు. ఈ పరిస్థితుల్లో ఉన్న స్థలంలోనే ఇల్లు నిర్మించుకోవాలని, గడువులోగా పూర్తి చేసుకోకుంటే.. బిల్లులు వచ్చే పరిస్థితి లేదని వివరించనున్నారు. సదస్సులకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించనున్నారు. ఇన్‌ఛార్జిలుగా నియమితులైన అధికారులు, గృహనిర్మాణ సంస్థ ఇంజినీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొంటారు.

ఇదీ సంగతి	
మొత్తం మంజూరైన ఇళ్లు	98,750
వీటిలో	
పూర్తయినవి	24,159
శ్లాబ్ పూర్తి(ఆర్‌సీ)	13,125
శ్లాబ్ స్థాయి (ఆర్ఎల్)	5933
పునాది స్థాయి(బీఎల్)	18668
ప్లింత్ బీమ్(పీబీ)	1345
పునాది స్థాయి కంటే తక్కువ(బీబీఎల్)	26,172
ఇప్పటి వరకు ప్రారంభం	9077

● దీనిపై గృహనిర్మాణశాఖ పీడీ దయాకర్ వివరణ కోరగా... ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ కచ్చితంగా నిర్మించుకోవాలి. లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన, సకాలంలో బిల్లుల చెల్లింపు, ఇసుక, సిమెంట్, ఇనుము తదితర సామగ్రి అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ నెల 28న అన్ని లేఅవుట్లలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.



వరద బాధితులకు మేము సైతం..


ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చెక్కు అందిస్తున్న గ్రోసు సుబ్బారావు, మురళీకృష్ణ

మురళీకృష్ణ హోటల్స్ రూ.5లక్షల విరాళం

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరులోని మురళీకృష్ణ హోటల్స్ అధినేతలు గ్రోసు సుబ్బారావు, గ్రోసు మురళీకృష్ణ... విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.5లక్షలు అందించారు. అమరావతిలోని సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ చెక్కును అందజేశారు. అఖిల గాండ్ల తెలికుల సంఘ సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు గ్రోసు సుబ్బారావు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.



ప్రైవేటు పాఠశాలలు, విద్యార్థులు రూ.3,62,221

నెల్లూరు(విద్య) : విజయవాడ వరద బాధితులకు జిల్లాలోని పలు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు, విద్యార్థులు రూ.3,62,221 సాయాన్ని బుధవారం అపస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌కు అందజేశారు. ఈ మొత్తాన్ని సీఎం సహాయ నిధికి జమ చేయనున్నట్లు శ్రీధర్ తెలిపారు. నగరంలోని ఎస్‌వీఆర్ స్కూల్ రూ.1,01,520, సౌత్ ఆములూరు శ్రీచక్ర ఇంగ్లిష్ మీడియం స్కూల్ రూ.40,700, అల్లీపురం విశ్వం హైస్కూల్ రూ.2,05,001, గీతాంజలి హైస్కూల్ రూ.25 వేల చొప్పున సేకరించి ఇచ్చారన్నారు.

చిల్డ్రన్‌పార్కు వాకర్స్ రూ.1.63 లక్షలు

నెల్లూరు(సాంస్కృతికం) : వరద బాధితులకు చిల్డ్రన్‌పార్కు వాకర్స్ రూ.1,63,162 విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. చిల్డ్రన్స్ పార్కులో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి విరాళం డీడీని అందజేశారు. వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొట్టే రామ్మూర్తి, కమిటీ సభ్యులు పి.శివప్రసాద్ నాయుడు, కె.పెంచలనాయుడు, కె.పెంచలనాయుడు, మాదాల వెంకటేశ్వర్లు, శంకర్, ఎల్.బాబు, వాకర్స్ ఇంటర్‌నేషనల్ గవర్నర్ శ్రీనివాసులరెడ్డి, కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు కోట గురుబ్రహ్మం, నలుబోలు బలరామయ్యానాయుడు పాల్గొన్నారు.




వస్తువులు ఇస్తున్న సబ్‌కలెక్టర్ శ్రీపూజ

దివ్యాంగులకు వస్తువులు అందజేత

కందుకూరువట్టణం: పట్టణంలోని స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల పాఠశాలను బుధవారం సబ్‌కలెక్టర్ టి.శ్రీపూజ సందర్శించారు. ఈసందర్భంగా దివ్యాంగ పిల్లలకు అందుతున్న వసతి, భోజనం తదితర వివరాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులకు ఆట వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, చక్కా కేశవరావు పాల్గొన్నారు.


సమీక్షిస్తున్న కలెక్టర్ ఆనంద్

లక్ష్యాలు అధిగమించకుంటే చర్యలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఆనంద్ హెచ్చరించారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో బుధవారం ఉదయగిరి, దుత్తలూరు మండలాల ఉపాధి హామీ పథకం ఉద్యోగులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కూలీలకు పని దినాల కల్పన, పండ్ల తోటల పెంపకం లక్ష్యాల్లో వెనుకబడిన ఉద్యోగులు, క్షేత్ర సహాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు చేయించకుంటే మీరేం చేస్తున్నారని ఏపీవోలు, సాంకేతిక సహాయకులను ప్రశ్నించారు. లక్ష్యాలు సాధించకపోతే చర్యలు తప్పవని మండిపడ్డారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డ్వామా పీడీ వి.శ్రీనివాసులు, ఆత్మకూరు ఆర్డీవో మధులత, ఏపీడీ గాయత్రీదేవి, ఇన్‌ఛార్జి ఎంపీడీవోలు శ్రీనివాసరావు, సంధ్యాలక్ష్మి, ఏపీవోలు శ్రీనివాసులు, బ్రహ్మయ్య, ఈసీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ సూచించారు. సీతారామపురం జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. సైన్సు పాఠంలో ఓ ప్రశ్నను అడిగి సమాధానం చెప్పి, విద్యార్థితో చిత్రం గియమని చెప్పారు. నాడు-నేడు పనులు ఈ నెలాఖరు లోపు పూర్తి చేయించాలని ఎంఈవో, ఉపాధ్యాయులకు సూచించారు. బెస్త కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పబ్బులేటిపల్లి రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి, ఆత్మకూరు సీతారామపురం తహసీల్దారు కృష్ణారెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో భార్గవి, ఎంఈవో మస్తాన్‌వలి, ఏవో చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ కరవు.. సమస్యల దరువు

రైతుబజార్‌లో తప్పని ఇక్కట్లు


కూరగాయలు కొనుగోలు చేస్తున్న స్థానికులు

పట్టణంలోని రైతుబజార్‌పై పర్యవేక్షణ కొరవడింది. అధికారి నియామకంలో ప్రజాప్రతినిధి, ఉన్నతాధికారుల మధ్య ఏకాభిప్రాయం కుదరక నెలలుగా నియమించలేదు. వీరి పంతాలతో కూరగాయల రైతులు, వినియోగదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

న్యూస్‌టుడే, కావలి

పట్టణంలోని ట్రంకురోడ్డులో ఏర్పాటుచేసిన రైతుబజార్‌లో కూరగాయలు కొనుగోలుకు నిత్యం వేలాదిమంది వస్తుంటారు. కూరగాయల ధరల నిర్ణయంతో పాటు సమస్యల పరిష్కారించేందుకు ఎస్టేట్ అధికారిని ప్రభుత్వం నియమిస్తోంది. ఈ పోస్టులో కొన్నాళ్లుగా ఎవరూ లేకపోవడంతో సమస్యగా మారింది. గతంలో ఉన్న అధికారి ప్రమోషన్‌పై సెలవుపై 50 రోజుల క్రితం వెళ్లగా కొత్తగా వచ్చే వారి విషయమై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధి పంతానికి పోయారు. ఇరువైపులా నెలకొన్న పట్టుదల కారణంగా రైతుబజారులో వ్యాపారులు నడిపిందే నడుస్తోంది. కనీసం పారిశుద్ధ్య పనులు కూడా చేయడం లేదు. సెప్టిక్ ట్యాంక్ నిండడంతో తాళం వేశారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ఇక్కడ ఉండే వారు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కాకుండా ఉన్నాయి. మధుమేహ వ్యాధిగ్రస్థులు, ఇతర కూరగాయల వ్యాపారులు రూ.10 చెల్లించి రైతుబజార్ వెలుపల ఉన్న సులభ్ కాంప్లెక్స్‌కు వెళుతున్నారు. మరికొందరేమో ఇళ్లకు వెళ్లి వస్తున్నారు.

తరలని చెత్త

నిత్యం రెండుసార్లు చెత్తాచెదారం శుభ్రం చేయాలన్న ఆదేశాలను కావలి పురపాలక సంఘం పారిశుద్ధ్య యంత్రాంగం పట్టించుకోవడం లేదు. చిరు వ్యాపారులతో తలా కొంత నగదు వేసుకుని శుభ్రం చేసే సిబ్బందికి ఇస్తున్నారు. కాపలాదారుడ్ని కూడా అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో వస్తువులు పోతున్నాయని దుకాణదారులే ఏర్పాటుచేశారు. షెడ్లపై ధ్వంసమై వర్షమొస్తే తడుస్తున్నారు.

తాగునీరు కరవే!

ప్రతి నెల రూ.రెండున్నర వేల వరకు ఒక్కో దుకాణదారుడు చెల్లిస్తున్నారు. 104 మంది నుంచి నెలకు రూ.1.10 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. అయినా దాహమేస్తే తాగేందుకు నీటి వసతి కల్పించలేదు. ఇక ధరల పట్టికను పర్యవేక్షించే నాథుడు కూడా లేకుండాపోయారు.

అంచనాలు పంపించాం

మల్లికా శ్రీనివాసులు, కార్యదర్శి, మార్కెటింగ్ కమిటీ

ఇప్పటికే అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు పంపించాం. జిల్లా సహాయ సంచాలకురాలి ఆధ్వర్యంలోనే దీన్ని పూర్తి చేశాం. రెగ్యులర్ ఈవో వస్తే ఇబ్బందులుండేవి కావు.

బాడుగ వసూలు చేస్తున్నారు



నెలనెలా బాడుగకు వస్తున్నారు. గత నెల మాటలు చేసేటప్పుడు రెండు రోజుల్లోగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని సిబ్బంది నుంచి వచ్చిన అధికారులు చెప్పారు. ఆ తర్వాత పట్టించుకోలేదు.

– మాకాని రజని

ఉదయాన్నే వస్తుంటాం



ప్రతి రోజూ ఉదయాన్నే వస్తుంటాం. సాయంత్రం పొద్దుపోయాక ఇళ్లకు వెళతాం. వ్యాపార వేళల్లో కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇబ్బందిగా ఉంది. అనధికారిక వ్యాపారులు పెట్రేగిపోతున్నారు.

– ఏటా సునీత

ముగిసిన ఆటల పోటీలు

వింజమూరు, వరికుంటపాడు : స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఆటల పోటీలు బుధవారం ముగిశాయి. స్కూల్ గేమ్స్‌లో కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, యోగా విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అభినందించారు. వరికుంటపాడులో తెదేపా కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు అధ్యక్షతన నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే విజయరామిరెడ్డి, ఎమ్మెల్యే సతిమణి కాకర్ల ప్రవీణ, జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి, ఏడీఏలు శేషగిరిరావు, ఏడీఏ చెన్నారెడ్డి, వ్యవసాయాధికారి రవికుమార్, ఉద్యానవనాధికారి జయశ్రీ పాల్గొన్నారు.

జిల్లా సాధనకు కలసికట్టుగా ఉద్యమం

ఉదయగిరి : ఉదయగిరి జిల్లా సాధనకు పోరాట సంఘాలు, సంస్థలు, వేదికలు కలసికట్టుగా ఉద్యమించాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టరు జి.సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి వింజమూరు తెదేపా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కలిసి జిల్లా సాధనపై చర్చించారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు డాక్టర్ వేణుగోపాల్, దస్తగిరి అహమ్మద్, డాక్టర్ శ్యాంప్రసాద్, న్యాయవాది శేషారెడ్డి, ప్రసాద్, ఖాదర్ బాషా, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ చెప్పిన మాటలు నీటిమూటలేనా

ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని ఆందోళన

తోటపల్లిగూడూరు, మనుబోలు, న్యూస్‌టుడే: ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తామని కలెక్టర్ చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్ అన్నారు. పలు గ్రామాల్లో సీపీఐ నేతల బృందం పర్యటించి సాగునీటి కాలువలను పరిశీలించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం వద్ద రైతు సమస్యలపై ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కలెక్టర్ సాగు నీటి కాలువల్లో వ్యర్థాలు తొలగించడంతో పాటు నీటిపారుదలకు అడ్డంకులు తొలగించాలని ఆదేశించారన్నారు. అధికారులు ఎక్కడా ఆ పనులు చేయలేదన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోతున్నారన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

వైద్యుల కొరత తీరుస్తాం: డీసీహెచ్ఎస్

ఉదయగిరి, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రానికి దూరంగా ఉండే సీహెచ్‌సీల్లో వైద్యుల కొరత తీరుస్తామని డీసీహెచ్ఎస్ (జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి) రమేష్‌నాథ్ వెల్లడించారు. డిప్యుటేషన్‌పై వెళ్లిన వారు తిరిగి చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు అనీషా, ఠాగూర్, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్

కలిసికట్టుగా.. సంస్థను ముందంజలో నిలుపుదాం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యుత్తు ఉద్యోగులు కలిసికట్టుగా పనిచేసి సంస్థను ముందంజలో ఉంచాలని విద్యుత్తుశాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ వి.విజయన్ పేర్కొన్నారు. నగరంలోని విద్యుత్తు భవన్‌లో బుధవారం ఆయన సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సెక్షన్ పరిధిలో పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై వినియోగదారులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. విద్యుత్తు బకాయిల్లో జిల్లా వెనుకబడి ఉందనీ, వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు. విద్యుత్తు దీపాలు పగలు వెలగకుండా, తీగలు వేలాడకుండా, చెట్లకొమ్మలు అల్లుకోకుండా చూడాలని సూచించారు. సీనియర్ అకౌంట్స్ అధికారి పి.మురళి పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ అడ్డగింత

ఇరువర్గాల దాడులు ● పెనుబల్లి సర్పంచికి గాయాలు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టరును పెనుబల్లి సర్పంచి ఓడ పెంచలయ్య, అనుచరులు మంగళవారం అర్ధరాత్రి అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య దాడులు జరిగాయి. పోలీసుల సమాచారం మేరకు.. మండల పరిధిలోని పెనుబల్లిలో సర్పంచి పెంచలయ్య, అనుచరులు జొన్నవాడ నుంచి అనుమతి లేకుండా వస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఆపారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది. అనంతరం పరస్పరం దాడులకు పాల్పడ్డారు. పెంచలయ్య కుటుంబ సభ్యులు, ఇరువర్గాలకు గాయాలయ్యాయి. 108కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. ఇరు వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

కొలువైన పోలేరమ్మ తల్లి

☛ పోటెత్తిన భక్తజనం



ఆలయం వద్ద పుష్పాలంకరణ.. సిద్ధమైన అమ్మవారి పీఠం

వెంకటగిరి : గ్రామశక్తి పోలేరమ్మ జాతరలో కీలక ఘట్టమైన విగ్రహం తయారీ బుధవారం సాయంత్రానికి పూర్తయింది. పుట్టినిల్లయిన కుమ్మరింట అమ్మవారి ప్రతిమను తయారు చేశారు. కుమ్మరి కుటుంబీకులు పోలేరమ్మకు సాంగ్యం అందజేశారు. రాజాలు సమర్పించిన పట్టు చీరను అలంకరించారు. విగ్రహం తయారీ పూర్తయ్యాక అమ్మవారిని దర్శించుకునేందుకు ఉంచారు. నష్ట మాలను పత్తి కుటుంబీకులు పోలేరమ్మ నుదుట కట్టారు. అనంతరం పోలేరమ్మను దర్శనం కోసం వెలుపల ఉంచారు. వేలాది మంది భక్తులు పోలేరమ్మను దర్శించుకున్నారు.

భవిత కేంద్రాల్లో డిజిటల్ బోధన

యాప్‌లతో నిఘా


ఉదయగిరి భవిత కేంద్రంలో ట్యాబ్‌లో నేర్చుకుంటున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, దుత్తలూరు, ఉదయగిరి

భవిత కేంద్రాల్లో డిజిటల్ విధానంలో బోధిస్తున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ట్యాబ్‌లు అందించి ప్రత్యేక యాప్‌ల ద్వారా శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లు దుర్వినియోగం కాకుండా యాప్‌ల ద్వారా నిఘా పెడుతున్నారు. దీంతోపాటు ఉపాధ్యాయుల బోధన తీరు ఆన్‌లైన్‌లో నమోదయ్యేలా చూస్తున్నారు. విద్యార్థి ప్రగతిని ఎప్పటికపుడు ఉన్నతాధికారులు సమీక్షించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

మెరుగుపడుతున్న చదువు

జిల్లాలో 38 మండలాల్లో భవిత కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాల్లో విద్య అభ్యసిస్తున్న చిన్నారుల్లో వినికిడి సమస్య, కంటిచూపు సరిగా లేని 188 మంది చిన్నారులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. 98 మంది ఉపాధ్యాయులకు అందించారు. చిన్నారులు తమ సమస్యల్ని అధిగమించేలా ట్యాబ్‌ల్లో 32 యాప్‌లు పొందుపరిచారు. దివ్యాంగ చిన్నారులు చదువుతోపాటు సులువుగా పనులు చేసుకునేందుకు ఇవి ఊతమిస్తున్నాయి. దీంతో చదువులో చిన్నారులు మెరుగుపడుతున్నారు. డిజిటల్ విద్య ద్వారా వంద శాతం ఫలితాలు రావాలని ప్రభుత్వం కోరుకుంటోంది.

నిరంతర పరిశీలన

పెంచలయ్య, జిల్లా సహిత విద్య సీఎంవో

చిన్నారులకు అందించిన ట్యాబ్‌ల్లో గూగుల్ ఫ్యామిలీ లింక్ యాప్ ఉంటుంది. దీని ద్వారా భవిత కేంద్రాలు, బయట జరుగుతున్న బోధనపై నిరంతరం పరిశీలన ఉంటుంది. ఉపాధ్యాయులు బోధన, చిన్నారుల పనితీరు తదితర అంశాలను అధికారులు ఎప్పటికపుడు పరిశీలించవచ్చు. బోధకులకు కూడా శిక్షణ ఇచ్చాం. తాజాగా గూగుల్ ఫ్యామిలీ యాప్, ట్యాబ్‌ల వాడకంలో ఏర్పడుతున్న సాంకేతిక ఇబ్బందులపై కూడా అవగాహన కల్పించాం.

స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

బిట్రగుంట : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పించిన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం నెరవేర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జడ్పీ సీఈఓ కన్నమనాయుడు పేర్కొన్నారు. బుధవారం బోగోలు పంచాయతీ ఆవరణలో స్వర్ణాంధ్ర 2047 గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వనరులను ఉపయోగించుకుంటే వృద్ధిరేటు గణనీయంగా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారావు, ఈవోపీఆర్డీ జహీర్ గ్రామ సర్పంచి అనిత, తెదేపా మండల అధ్యక్షుడు ఎమ్.నాగేశ్వరావు, మహిళా నాయకురాలు అరుణ పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది' సద్వినియోగం చేసుకోవాలి

ఉదయగిరి : పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి సూచించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం సిబ్బందితో సమీక్షించారు. అధికారుల సూచనలు రైతులు పాటించాలన్నారు. ఏడీఏ చెన్నారెడ్డి, ఏఈవోలు సుధీర్, రాజశేఖర్ రెడ్డిపాల్గొన్నారు.

సమాచార స్రవంతి

నిమ్మకాయల ధరలు

పొదలకూరు (కిలో..)

పెద్దవి	రూ. 55
చిన్నవి	రూ. 75

బంగారం ధరలు

గ్రాము ధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ.7,266
సవర ధర:	రూ.58,128
వెండి గ్రాము :	రూ.96.50

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	124
రిటైల్	146
లేయర్	115
బ్రాయిలర్స్	212
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	242
లేయర్ మాంసం	195
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	134
లేయర్	115
బ్రాయిలర్స్	240
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	264
లేయర్ మాంసం	195

సమన్వయంతో కసుమూరు ఉరుసు నిర్వహిద్దాం : సోమిరెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : కసుమూరు గంధ ఉరుసుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆ మేరకు నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 29, 30, అక్టోబరు 1న జరిగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. కసుమూరు చెరువుకు వెంటనే నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా, సీసీ కెమెరాల ఏర్పాటు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, వైద్యశిబిరాల నిర్వహణ మెరుగుపరచడంతోపాటు బయోటాయ్‌లెట్లను ఏర్పాటు చేయాలన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

వైకాపా పాలనలో భారీ దోపిడీ

వెంకటాచలం: వైకాపా పాలనలో గ్రావెల్ అక్రమ తరలింపులు, సాగనీటి పనుల్లో భారీగా దోపిడీ జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ఎగువమిట్టలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు చెరువుల్లో 11లక్షల టన్నుల గ్రావెల్ అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్న కాకాణి, ప్రస్తుతం శ్మశానాలకు, పేదల ఇళ్లకు, రైతులు పొలాలకు మట్టి తోలుకుంటుంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పంట కాలువల్లో ఎలాంటి పనులు చేయకుండానే రూ.150 కోట్లు దోచుకున్నారని, ప్రస్తుతం కాలువలకు కొత్త రూపు తెస్తామన్నారు. తాము అక్రమ తరలింపులు చేయమని, ప్రజలు, రైతుల అవసరాలకు మట్టి తరలించుకునేందుకు సహకరిస్తామన్నారు.

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు



వితరణ చేసిన ట్రాక్టర్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయకుడు కందల రాజారెడ్డి

పంచాయతీకి యంత్రాల వితరణ

అల్లూరు, న్యూస్‌టుడే: అల్లూరుపేటలోని కేవస్టార్ ఫౌండేషన్ రూ.8 లక్షల విలువైన యంత్రాలను ప్రజా ప్రయోజనం కోసం బుధవారం వితరణ చేశారు. తాగునీరు సరఫరాకు ట్రాక్టర్, నీటి ట్యాంకరు ఇచ్చారు. నగర పంచాయతీలో చెత్త తరలించేందుకు ట్రాక్టరు వితరణ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కందల రాజారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి కందల శివరామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వితరణ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీయస్‌ఆర్ ట్రస్ట్ సభ్యుడు దేవిరెడ్డి దశరథరామిరెడ్డి, విశ్రాంత ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఎంవీఐగా చెన్నూరి రాంబాబు

కందుకూరు పట్టణం: కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారిగా పనిచేస్తున్న రఫీ నెల్లూరు ఉప రవాణా కమిషనర్ కార్యాలయానికి ఇటీవల బదిలీ అయ్యారు. ఈ మేరకు కమిషనర్ కార్యాలయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎంవీఐగా పనిచేస్తున్న చెన్నూరి రాంబాబును కందుకూరు ఇన్‌ఛార్జి ఎంవీఐగా ఎంపికయ్యారు. బుధవారం బాధ్యతలు చేపట్టారు.

కూటమి ప్రభుత్వంతో సుపరిపాలన

లింగసముద్రం: వంద రోజుల్లోనే ప్రజలు మెచ్చిన సుపరిపాలన అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం లింగసముద్రంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పొదుపు సంఘాల సభ్యులకు రుణాల చెక్కును అందజేశారు. మండల తెదేపా పార్టీ అధ్యక్షుడు గోపాలరావు, నాయకులు రంగయ్య, కల్పన, బాలకోటయ్య, సాంబయ్య, నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్

దగదర్తి : మండలంలోని దగదర్తి, కట్టుబడిపాలెం, ఉప గుంటపాలెం, దుండిగం, రామలింగాపురం ఉన్నత పాఠశాలల్లో బుధవారం చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఐదు ఉన్నత పాఠశాలల పరిధిలో 500 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.

అడుగుకో గుంత.. గజానికో గొయ్యి

అధ్వానంగా రహదారులు

రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ఎక్కడ చూసినా అడుగుకో గుంత, గజానికో గొయ్యి అన్నచందంగా మారడంతో అడుగు పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. కనీసం గుంతల్లో చారెడు మట్టిపోసిన దాఖలాలు లేవు. రాత్రిళ్లు పాదచారులు గుంతల్లో పడి గాయపడుతున్నారు. ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురై ఆసుపత్రుల్లో చేరుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.

-న్యూస్‌టుడే, కావలి, కందుకూరు, ఉదయగిరి, దుత్తలూరు

కావలి పట్టణంలోని కస్తూరిమిట్ట ప్రాంతంలో అంతర్గత రహదారి అధ్వానంగా మారింది. సిమెంట్‌తో నిర్మించిన ఈ రహదారి అంతా ధ్వంసమైంది. నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలకు తగ్గట్టుగా చేపట్టకపోవడంతో అనతికాలంలోనే దెబ్బతింది. పట్టణ శివారు ఇందిరమ్మ కాలనీ, అష్టలక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో చాలా వరకు గ్రావెల్ రహదారులే కనిపిస్తున్నాయి. నడిబొడ్డున ఉన్న ప్రాంతాల్లో మాత్రం ఇలా ధ్వంసమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ గత కొద్ది నెలల్లోనే కావలి పాతూరులో రెండు చోట్ల రోడ్ల నిర్మాణాలను రూ.9 లక్షలతో చేపట్టారు. అధ్వానంగా తయారైన వాటిని బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై కావలి పురపాలక సంఘ కమిషనర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నుడా నిధులు రూ.10 కోట్ల వరకు రానున్నాయన్నారు. వీటితో త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.



కావలి: ఛిద్రమైన రోడ్డు

● కందుకూరు పట్టణంలో దక్షిణబజారు ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోలేదు. పోతురాజుమిట్ట నుంచి మార్కెట్ కూడలికి వెళ్లే ఈ రోడ్డు అడుగడుగునా గతుకులమయంగా మారింది. పోతురాజుమిట్ట, ఇస్లాంపేట, వరపర్లవారిపాలెం, శ్రీనగర్ కాలనీ, రామ్‌నగర్, ఎర్రగుంటపాలెం ప్రాంతాలతో పాటు వీటిన గ్రామాలు ఆనందపురం, శామీర్‌పాలెం, మట్టుగుంట, కంద్రావారిపాలెం ప్రాంతాల ప్రజలు పట్టణానికి ఈ దారిలో నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. పాఠశాలలు, కళాశాలల బస్సులు, పెద్దబజారుకు సరకులు సరఫరా చేసే లారీలు నిత్యం ఈ రోడ్డులో తిరుగుతుంటాయి. దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసిన రోడ్డు కావడం, నిత్యం భారీ వాహనాలు తిరుగుతుండడంతో గతుకులమయంగా తయారైంది. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఈ విషయమై రూ.50 లక్షలతో ప్రతిపాదనలు పంపామని ఏఈ లోకేష్ తెలిపారు.

నడిచేదెలా?

ఉదయగిరి పట్టణంలో అంతర్గత రహదారుల గుంతలతో నడిచేందుకు వీల్లేని విధంగా ఉన్నాయి. పట్టణంలోని బాలాజీనగర్‌లో సిమెంటు రోడ్డు ధ్వంసమైంది. గుంతల్లో వర్షపు నీరు చేరడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు వెనుకాడుతున్నారు. ఈ మార్గంలో వ్యాపార సముదాయాలు, ప్రైవేటు పాఠశాలలు, ప్రైవేటు వైద్యశాలలు ఉండడంతో నిత్యం రాకపోకలతో రద్దీగా ఉంటుంది. అధికారులు దృష్టిపెట్టి తీసుకొని గుంతలు మరమ్మతులు చేయిస్తామని గుంతల పట్టణ కార్యదర్శి కరిముల్లా తెలిపారు.



ఉదయగిరి: సీసీ రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

బంగారు వ్యాపారులు జాగ్రత్తలు తప్పనిసరి: డీఎస్పీ

కావలి : పట్టణ పరిధిలో బంగారు వ్యాపారులు జాగ్రత్తలు పాటిస్తూ లావాదేవీలను కొనసాగించాలని డీఎస్పీ శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం తన ఛాంబర్‌లో బంగారం వ్యాపారులతో సమావేశమయ్యారు. చోరీలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు.

మాజీ ఎంపీపీ కుటుంబానికి బొల్లినేని పరామర్శ

కొండాపురం : కొండాపురం మాజీ ఎంపీపీ నర్రా కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకటరామారావు కొండాపురంలో ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళం

లింగసముద్రం : వరద బాధితుల సహాయార్థం లింగసముద్రానికి చెందిన అర్థాకుల బాబు రూ.20 వేలు విరాళం ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు అందజేశారు. బుధవారం తహసీల్దారు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నగదు అందించారు. పెదపవని గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు రూ.50 వేలు చెక్కును విరాళంగా అందజేశారు.

29న మోడల్ టెట్ పరీక్ష

ఉదయగిరి : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉదయగిరి ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 29న మోడల్ టెట్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆశాఖ ఉపాధ్యాయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఆదివారం ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు మోడల్ టెట్ పరీక్షను నిర్వహిస్తామన్నారు. పరీక్షకు హాజరయ్యేవారు శుక్రవారం సాయంత్రం జి.సుబ్బారెడ్డి (8464009535), ఎం. ఫణిరాజు(9704719356), షేక్ హనీఫ్ (8985121231)లను సంప్రదించాలని సూచించారు.

దుత్తలూరులో దీన్ దయాళ్ జయంతి వేడుకలు

దుత్తలూరు : గ్రామంలో బుధవారం భాజపా ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాజపా మండలాధ్యక్షుడు చుండి హరిగోపాల్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి, నాయకులు పాల్గొన్నారు. **జలదంకి :** గ్రామంలో దీన్‌దయాళ్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో భాజపా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్‌రెడ్డి , భాజపా మండల ప్రధాన కార్యదర్శులు వంటేరు రాకేష్‌రెడ్డి, ముడి కిషోర్ రెడ్డి, పాల్గొన్నారు.

న్యాయం చేయకుంటే ఉద్యమం ఉద్ధృతం

కలిగిరి : మండలంలోని రావులకొల్లు ఆశా కార్యకర్త విజయమ్మకు న్యాయం చేయకుంటే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు విజయలక్ష్మి, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు పి.అంబేద్కర్ మాదిగ పేర్కొన్నారు. రావులకొల్లు ఆశా కార్యకర్త విజయమ్మను విధుల నుంచి



నినాదాలు చేస్తున్న ఆందోళనకారులు

తొలగింపునకు నిరసనగా ఐదో రోజైన బుధవారం పీహెచ్‌సీలో నిరసన కార్యక్రమాలు కొనసాగాయి.

సాగులో అప్రమత్తంగా ఉండాలి

కలిగిరి : పంటలకు ఆశించే చీడపీడలు, సాగులో రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవనశాఖ అధికారి షాహిల్ తెలిపారు. మండలంలోని పెదకొండూరు, పోలంపాడు గ్రామాల్లో బుధవారం జరిగిన

సంక్షిప్త సమాచారం

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు లక్ష్మీప్రసాద్, వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖ సిబ్బంది అనూష, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అధికారులకు సత్కారం

ఉదయగిరి : ఉదయగిరి పంచాయతీరాజ్ పీఐయూ సబ్ డివిజన్‌లో ఇన్‌ఛార్జి డీఈఈగా పనిచేస్తూ పదోన్నతిపై బదిలీ అయిన వేణుగోపాల్‌రెడ్డిని స్థానిక కార్యాలయ ఆవరణలో ఏఈలు, ఇంజినీరింగ్ సహాయకులు, కార్యాలయ ఉద్యోగులు, గుత్తేదారులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో డీఈఈ కృష్ణబాబు, ఏఈలు శ్రీనివాసరాజు, తిరుమలయ్య, రవీంద్రనాథ్, వాణి, నందకిషోర్, సీనియర్ సహాయకుడు నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

సీతారామపురం : మండలంలో సమస్యలు పరిష్కరించాలని మాజీ జడ్పీటీసీ సభ్యురాలు కలివెల జ్యోతి కలెక్టరు ఆనంద్‌ను కోరారు. సీతారామపురంలో కలెక్టరు పర్యటనకు రాగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం ఆమె అందజేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

రాజకీయ జీవితమిచ్చిన పార్వతమ్మ: ఎమ్మెల్యే

కావలి, న్యూస్‌టుడే: తనకు రాజకీయ భిక్ష పెట్టింది మాగుంట పార్వతమ్మేనని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఉదయగిరి కూడలిలో సంతాప సభ ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ తనకు తొలుత జలదంకి సహకార సంఘం ఛైర్మన్ ఆ తరువాత మండల పరిషత్ అధ్యక్ష పదవులు ఇచ్చి రాజకీయ ఉన్నతికి బాటలు వేశారని గుర్తు చేసుకున్నారు. బృందావన కాలనీ కమిటీ అధ్యక్షులు శ్రీరాం మాల్యాద్రి, బచ్చు వీరాస్వామి, తదితరులు సంతాపం వెలిబుచ్చారు. కార్యక్రమాల్లో తెదేపా పట్టణాధ్యక్షులు గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు, పోట్లూరి శ్రీనివాసులు, పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు, గుంటుపల్లి శ్రీదేవి, రాజకుమార్‌చౌదరి, సిద్ధు, పబ్బా సాయి, ఉమ పాల్గొన్నారు. **ఉదయగిరి :** ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ మృతి తీరని లోటని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎ ఆమె మరణం పేద ప్రజలకు తీరని లోటన్నారు.

ఎన్‌సీసీకి ఎంపికైన ఇంజినీరింగ్ విద్యార్థులు

కందుకూరు పట్టణం : ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం 34 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ అధికారులు నిర్వహించిన ప్రత్యేక క్యాంపులో 25 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల సాంకేతిక డైరెక్టర్ కె.విజయ్ శ్రీనివాస్ తెలిపారు. కమాండింగ్ అధికారి కర్నల్ మోహన్, సబ్‌మేజర్ పుష్పరాజ్, సుబేదార్ సంతోష్‌సింగ్ అభినందించారు.

దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఉదయగిరి : క్రైస్తవుల పవిత్ర గంథమైన బైబిలు, ఏసుక్రీస్తు, పాస్టర్లను దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పలువురు పాస్టర్లు బుధవారం సీఐ వెంకటరావును కలిసి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు ఆరోన్, రవికుమార్, చెంచయ్య, జాషువ తదితరులు పాల్గొన్నారు.

ఉప ఖజానా కార్యాలయంలో ఆడిట్

ఉదయగిరి : స్థానిక ఉప ఖజానా కార్యాలయంలో వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం ఆడిట్ సభ్యులు దస్త్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆడిట్ అధికారులు మోషే, యుగంధర్, నరేంద్ర ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లావాదేవీల దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఉప ఖజనాధికారిణి మమత, అకౌంటెంట్లు శ్రీహరి, కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

సమస్య: పట్టణంలోని రామ్మూర్తిపేటలో సాయిబాబా ఆలయం నుంచి తుమ్మలపెంట వెళ్లే రహదారి చెత్తమయంగా మారింది.- **దామెర్ల సత్య ఈశ్వరచంద్ర, రామ్మూర్తిపేట**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. **- ఎం. శ్రీనివాసులురెడ్డి, ఏఈ - న్యూస్‌టుడే, కావలి**

? స్థానిక చైతన్య పాఠశాల ప్రధాన వీధిలో మురుగు నీరు నిలిచిపోవడంతో దోమలు పెరుగుతున్నాయి. వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. **- అనుదీప్ కుమార్, స్థానికుడు**

✓ పారిశుద్ధ్య కార్మికులకు తెలిపి బ్లీచింగు చల్లిస్తాను. – మహేశ్, పంచాయతీ కార్యదర్శి, – న్యూస్‌టుడే, గుడ్లూరు

100 రోజుల్లో చంద్రబాబు పాలన అద్భుతం: ఎంపీ

వింజమూరు: కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే సీఎం చంద్రబాబునాయుడు అద్భుతమైన పరిపాలన అందించారని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సాతానువారిపాలెం, జీబీకే ఆర్ గిరిజన కాలనీలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా జిల్లాలో 150 మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటుచేశామన్నారు. మరో 50 చోట్ల అవసరమని దరఖాస్తులు రాగా ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ కృష్ణా జలాలు పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయరుకు వస్తే నీటిసమస్యలు తీరుతాయన్నారు. సోమశిల హైలెవల్ కాలువ పనులు కూడా త్వరితగతిన జరిగేలా కృషి చేస్తానన్నారు. వింజమూరులో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ఏర్పాటు చేయాలని సాధన సమితి సభ్యులు అర్జీ అందజేశారు. బుక్కాపురంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



మహిళలకు నీటి బిందె అందజేస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే సురేష్

మూడు ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను గుడ్లూరు పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. గుళ్లపాలెం సమీపంలోని మన్నేరు నుంచి ఇసుకను తరలిస్తున్నారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించగా పోట్లూరు వద్ద ట్రాక్టర్లను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు.

రిమాండు విధింపు

ఉలవపాడు, న్యూస్‌టుడే: మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తికి కోర్టు రిమాండ్ విధించింది. రామాయపట్నంలో ఓ వ్యక్తి గొలుసు దుకాణం నిర్వహిస్తూ.. మద్యాన్ని అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేటు రిమాండు విధించినట్లు ఎస్సై అంకమ్మ తెలిపారు.

మద్యం పట్టివేత

ఉలవపాడు, న్యూస్‌టుడే: చాకిచర్ల వద్ద గోవా మద్యాన్ని విక్రయిస్తుండగా బుధవారం ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుడ్లూరు మండలానికి చెందిన వ్యక్తి, కావలి మండలానికి చెందిన మరో వ్యక్తితో కలిసి ఈ మద్యాన్ని నెల్లూరు నుంచి తీసుకువచ్చి గ్రామంలో విక్రయిస్తున్నారు. సమాచారం రావడంతో దాడి చేసి 93 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అంకమ్మ తెలిపారు. వీరికి సరఫరా చేస్తున్న వ్యక్తులను త్వరలో పట్టుకుంటామన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్రగాయాలు

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని సున్నంవారిచింతల సమీపంలో మోటారు బైక్ అదుపుతప్పి బోల్తాపడడంతో వ్యక్తికి గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. తిరుమలాపురానికి చెందిన ఆలూరి వెంకటేశ్వరరెడ్డి ఉదయగిరికి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా సున్నంవారిచింతల సమీపంలో బైక్ అదుపుతప్పి పడిపోవడంతో గాయాలయ్యాయి. 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరుకు తీసుకెళ్లారు.



మురళీకృష్ణ హోటల్స్ రూ.5లక్షల విరాళం

న్యూస్‌టుడే(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరులోని మురళీకృష్ణ హోటల్స్ అధినేతలు గ్రోసు సుబ్బారావు, గ్రోసు మురళీకృష్ణ... విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.5లక్షలు అందించారు. అమరావతిలోని సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆ చెక్కును అందజేశారు. అఖిల గాంధీ తెలికుల సంఘ సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు గ్రోసు సుబ్బారావు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చెక్కు అందిస్తున్న గ్రోసు సుబ్బారావు, మురళీకృష్ణ

వరద బాధితులకు మేము సైతం..



ప్రైవేటు పాఠశాలలు, విద్యార్థులు రూ.3,62,221

నెల్లూరు(విద్య): విజయవాడ వరద బాధితులకు జిల్లాలోని పలు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు, విద్యార్థులు రూ.3,62,221 సాయాన్ని బుధవారం అపస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌కు అందజేశారు. ఈ మొత్తాన్ని సీఎం సహాయ నిధికి జమ చేయనున్నట్లు శ్రీధర్ తెలిపారు. నగరంలోని ఎస్‌వీఆర్ స్కూల్ రూ.1,01,520, సౌత్ ఆమలూరు ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ రూ.40,700, అల్లీపురం విశ్వం హైస్కూల్ రూ.2,05,001, గీతాంజలి హైస్కూల్ రూ.25 వేల చొప్పున సేకరించి ఇవ్వడం జరిగింది.

చిల్డ్రన్‌పార్కు వాకర్స్ రూ.1.63 లక్షలు

నెల్లూరు(సాంస్కృతికం): వరద బాధితులకు చిల్డ్రన్‌పార్కు వాకర్స్ రూ.1,63,162 విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. చిల్డ్రన్ పార్కులో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి విరాళం డీడీని అందజేశారు. వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొట్టె రామ్మూర్తి, కమిటీ సభ్యులు పి.శివప్రసాద్ నాయుడు, కె.పెంచల నాయుడు, కె.పెంచలనాయుడు, మాడాల వెంకటేశ్వర్లు, శంకర్, ఎల్.బాబు, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ శ్రీనివాసులురెడ్డి, కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు కోట గురుబ్రహ్మం, నలుబోలు బలరామయ్యనాయుడు పాల్గొన్నారు.





మంత్రి దుర్గేష్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

నెల్లూరుకు చేరుకున్న మంత్రి దుర్గేష్

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ బుధవారం రాత్రి నెల్లూరుకు చేరుకున్నారు. మంత్రి దుర్గేష్‌కు పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ ఆర్.రమణప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుబ్రహ్మణ్యం రాజు, డివిజనల్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, వంశీకృష్ణ, సునీల్‌కుమార్ స్వాగతం పలికారు. పలువురు నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. రాత్రి నెల్లూరులో బస చేసి గురువారం ఉదయం తిరుపతి జిల్లా వెంకటగిరి చేరుకుని పోలేరమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. జాతరలో పాల్గొని మూడు గంటలకు వెంకటగిరి నుంచి బయలుదేరి విజయవాడ వెళ్లనున్నారు.



సమీక్షిస్తున్న కలెక్టర్ ఆనంద్

లక్ష్యాలు అధిగమించకుంటే చర్యలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ లక్ష్యాలు సాధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఆనంద్ హెచ్చరించారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో బుధవారం ఉదయగిరి, దుత్తలూరు మండలాల ఉపాధి హామీ పథకం ఉద్యోగులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కూలీలకు పని దినాల కల్పన, పండ్ల తోటల పెంపకం లక్ష్యాల్లో వెనుకబడిన ఉద్యోగులు, క్షేత్ర సహాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు చేయించకుండా మీరేం చేస్తున్నారని ఏపీవోలు, సాంకేతిక సహాయకులను ప్రశ్నించారు. లక్ష్యాలు సాధించకపోతే విధుల్లో ఉండరని మండిపడ్డారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డ్వామా పీడీ వి.శ్రీనివాసులు, ఆత్మకూరు ఆర్డీవో మధులత, ఏపీడీ గాయత్రీదేవి, ఇన్‌ఛార్జి ఎంపీడీవోలు శ్రీనివాసరావు, సంధ్యాలక్ష్మి, ఏపీవోలు శ్రీనివాసులు, బ్రహ్మయ్య, ఈసీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆనంద్ సూచించారు. సీతారామపురం జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. సైన్సు పాఠంలో ఓ పాఠ్యాంశాన్ని చెప్పి, విద్యార్థితో చిత్రం గీయమని చెప్పారు. నాడు-నేడు పనులు ఈ నెలాఖరు లోపు పూర్తి చేయించాలని ఎంఈవో, ఉపాధ్యాయులకు సూచించారు. బెస్త కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పబ్బులేటిపల్లి రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి, ఆత్మకూరు సీతారామపురం తహసీల్దారు కృష్ణారెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో భార్గవి, ఎంఈవో మస్తాన్‌వలి, ఏవో చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కూరగాయలు కొనుగోలు చేస్తున్న స్థానికులు

పర్యవేక్షణ కరవు.. సమస్యల దరువు

రైతుబజార్‌లో తప్పని ఇక్కట్లు

పట్టణంలోని రైతుబజారుపై పర్యవేక్షణ కలో ప్రజాప్రతినిధి, అధికారి నియామకంలో ప్రజాప్రతినిధి, ఉన్నతాధికారుల మధ్య ఏకాభిప్రాయం కుదరక నెలలుగా నియమించలేదు. వీరి పంతాలతో కూరగాయల రైతులు, వినియోగదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

న్యూస్‌టుడే, కావలి

పట్టణంలోని ట్రంకురోడ్డులో ఏర్పాటుచేసిన రైతుబజారుకు కూరగాయలు కొనుగోలుకు నిత్యం వేలాదిమంది వస్తుంటారు. కూరగాయల ధరల నిర్ణయంతో పాటు సమస్యల పరిష్కరించేందుకు ఎస్టేట్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. ఈ పోస్టులో కొన్నాళ్లుగా ఎవరూ లేకపోవడంతో సమస్యగా మారింది. గతంలో ఉన్న అధికారిని ప్రసూతి సెలవుపై 50 రోజుల క్రితం పోస్టు ఖాళీ కావడంతో పోస్టు కొత్తగా వచ్చే వారి విషయమై ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధి పంతానికి పోతున్నారు. ఇదివరకు నెలకొన్న పట్టు దల కారణంగా రైతుబజారులో వ్యాపారులు సరిగ్గా పోతున్నారు. కనీసం పారిశుద్ధ్య పనులు కూడా చేయడం లేదు. సెప్టిక్ ట్యాంక్ నిండడంతో తాళం వేశారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ఇక్కడ ఉండే వారు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కాకుండా ఉన్నాయి. మధుమేహ వ్యాధిగ్రస్థులు, ఇతర కూరగాయల వ్యాపారులు రూ.10 చెల్లించి రైతుబజార్ వెలుపల ఉన్న సులభ్ కాంప్లెక్స్‌కు వెళుతున్నారు. మరికొందరేమో ఇళ్లకు వెళ్లి వస్తున్నారు.

తరలని చెత్త

నిత్యం రెండుసార్లు చెత్తాచెదారం శుభ్రం చేయాలన్న ఆదేశాలను కావలి పురపాలక సంఘం పారిశుద్ధ్య యంత్రాంగం పట్టించుకోవడం లేదు. దిన వ్యాపారులతో తల కొంత నగదు వేసుకుని శుభ్రం చేసే సిబ్బందిని నియమించుకుంటున్నారు. కాలుదారుల్లో కూడా అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో వస్తువుల పోతున్నాయని దుకాణదారులే ఏర్పాటు చేశారు. పైకప్పు ధ్వంసమై వర్షమొస్తే తడుస్తున్నారు.

తాగునీరూ కరవే!

ప్రతి నెలా రూ.రెండున్నర వేల వరకు ఒక్కో దుకాణదారుడు చెల్లిస్తున్నారు. 104 మంది నుంచి నెలకు రూ.1.10 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. అయినా దాహమేస్తే తాగేందుకు నీటి వసతి కల్పించలేదు. ఇక ధరల పట్టికను పర్యవేక్షించే నాథుడు కూడా లేకుండాపోయారు.

అంచనాలు పంపించాం

మల్లికా శ్రీనివాసులు, కార్యదర్శి, మార్కెటింగ్ కమిటీ

ఇప్పటికే అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు పంపించాం. జిల్లా సహాయ సంచాలకురాలి ఆధ్వర్యంలోనే దీన్ని పూర్తి చేశాం. రెగ్యులర్ ఈవో వస్తే ఇబ్బందులుండేవి కావు.

బాడుగ వసూలు చేస్తున్నారు



నెలనెలా బాడుగకు వసూలు చేస్తున్నారు. గత నెల వసూలు చేసేటప్పుడు రెండు రోజుల్లోగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామనిచెప్పారు. నుంచి వచ్చిన అధికారులు చెప్పారు. ఆ తర్వాత పట్టించుకోలేదు.

– మారెని రజని

ఉదయాన్నే వస్తుంటాం



ప్రతి రోజూ ఉదయాన్నే వస్తుంటాం. సాయంత్రం పొద్దుపోయాక ఇళ్లకు వెళుతుంటాం. వ్యాపార వేళల్లో కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇబ్బందిగా ఉంది. అనధికారిక వ్యాపారులు పేట్రేగిపోతున్నారు.

– ఏటా సునీత



సీఎంను కలిసిన అబ్దుల్ అజీజ్

వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన అబ్దుల్ అజీజ్ బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్పొరేషన్ల ఛైర్మన్లతో అమరావతిలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షకు హాజరైన అజీజ్.. ఆ సందర్భంగా చంద్రబాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

కలెక్టర్ చెప్పిన మాటలు నీటిమూటలేనా

ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని ఆందోళన

తోటపల్లిగూడూరు, మనుబోలు, న్యూస్‌టుడే: ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తామని కలెక్టర్ చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్ అన్నారు. పలు గ్రామాల్లో సీపీఐ నేతల బృందం పర్యటించి సాగునీటి కాలువలను పరిశీలించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం వద్ద రైతు సమస్యలపై ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కలెక్టర్ సాగు నీటి కాలువల్లో వ్యర్థాలు తొలగించడంతో పాటు నీటిపారుదలకు అడ్డంకులు తొలగించాలని ఆదేశించారన్నారు. అధికారులు ఎక్కడా ఆ పనులు చేయలేదన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోతున్నారన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

వైద్యుల కొరత తీరుస్తాం: డీసీహెచ్ఎస్

ఉదయగిరి, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రానికి దూరంగా ఉండే సీహెచ్‌సీల్లో వైద్యుల కొరత తీరుస్తామని డీసీహెచ్ఎస్ (జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి) రమేష్‌నాథ్ వెల్లడించారు. డిప్యుటేషన్‌పై వెళ్లిన వారు తిరిగి చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు అనీషా, ఠాగూర్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్

షార్ట్ టెండర్ నోటీసు

ఆర్.సి.నెం.4860-1/A1/GGH-NLR/2024 తేది: 25-09-2024

ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెల్లూరునకు అవసరమైన ఆర్థో ఇంప్లాంట్స్ సరఫరా చేయుటకు ఆసక్తి గల అర్హత కలిగిన సంస్థల నుండి టెండర్లు పిలవడమైనది. తేది: 26.09.2024 నుండి 03.10.2024 సాయంత్రం 2.00 గంటల వరకు టెండర్ ఫారాలు పొందగలరు మరియు సీల్డు టెండర్లు 03.10.2024న సాయంకాలం 4.00లోపు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెల్లూరు వారి కార్యాలయం నందు దాఖల పరచవచ్చు. ఇతర సమాచారం కొరకు మరియు లిస్ట్ ఆఫ్ ఐటమ్స్ కొరకు ఏదేని పని దినములలో కార్యాలయమున సంప్రదించవచ్చు మరియు తేది: 05.10.2024 నాడు ఉదయం 11.00 గంటలకు టెండర్లు శ్రీయుత ఛైర్మన్, జిల్లా పర్చేసింగ్ కమిటీ మరియు జాయింట్ కలెక్టర్, నెల్లూరు వారి సమక్షములో ఓపెన్ చేయబడును. అప్లికేషన్ ఖరీదు రూ.2,000/- DD ఇచ్చి టెండర్ ఫారం తీసుకోవలసిందిగా కోరడమైనది.

టెండర్లు నిలుపుదల చేయుటకు మరియు రద్దు చేయుటకు పూర్తి అధికారములు ఈ క్రింది సంతకము దారునికి కలవు.

సం/– అడిషనల్ డి.ఎం.ఇ/ సూపరింటెండెంట్,
ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెల్లూరు.

కలిసికట్టుగా.. సంస్థను ముందంజలో నిలుపుదాం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యుత్తు ఉద్యోగులు కలిసికట్టుగా పనిచేసి సంస్థను ముందంజలో ఉంచాలని విద్యుత్తుశాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ వి.విజయన్ పేర్కొన్నారు. నగరంలోని విద్యుత్తు భవన్‌లో బుధవారం ఆయన సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సెక్షన్ పరిధిలో పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై వినియోగదారులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. విద్యుత్తు బకాయిల్లో జిల్లా వెనుకబడి ఉందనీ, వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు. విద్యుత్తు దీపాలు పగలు వెలగకుండా, తీగలు వేలాడకుండా, చెట్లకొమ్మలు అల్లుకోకుండా చూడాలని సూచించారు. సీనియర్ అకౌంట్స్ అధికారి పి.మురళి పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న

ట్రాక్టర్ అడ్డగింత

ఇరువర్గాల దాడులు ● పెనుబల్లి సర్పంచికి గాయాలు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టరును పెనుబల్లి సర్పంచి ఓడ పెంచలయ్య, అనుచరులు మంగళవారం అర్ధరాత్రి అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య దాడులు జరిగాయి. పోలీసుల సమాచారం మేరకు.. మండల పరిధిలోని పెనుబల్లిలో సర్పంచి పెంచలయ్య, అనుచరులు జొన్నవాడ నుంచి అనుమతి లేకుండా వస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఆపారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది. అనంతరం పరస్పరం దాడులకు పాల్పడ్డారు. పెంచలయ్య కుటుంబ సభ్యులు, ఇరువర్గాలకు గాయాలయ్యాయి. 108కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. ఇరు వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

కొలువైన పోలేరమ్మ తల్లి

☛ పోటెత్తిన భక్తజనం





ఆలయం వద్ద పుష్పాలంకరణ.. సిద్ధమైన అమ్మవారి పీఠం

వెంకటగిరి : గ్రామశక్తి పోలేరమ్మ జాతరలో కీలక ఘట్టమైన విగ్రహం తయారీ బుధవారం సాయంత్రానికి పూర్తయింది. పుట్టినిల్లయిన కుమ్మరింట అమ్మవారి ప్రతిమను తయారు చేశారు. కుమ్మరి కుటుంబీకులు పోలేరమ్మకు సాంగ్యం అందజేశారు. రాజాలు సమర్పించిన పట్టు చీరను అలంకరించారు. విగ్రహం తయారీ పూర్తయ్యాక అమ్మవారిని దర్శించుకునేందుకు ఉంచారు. నష్ట మాలను పత్తి కుటుంబీకులు పోలేరమ్మ నుదుట కట్టారు. అనంతరం పోలేరమ్మను దర్శనం కోసం వెలుపల ఉంచారు. వేలాది మంది భక్తులు పోలేరమ్మను దర్శించుకున్నారు.



ఉదయగిరి భవిత కేంద్రంలో ట్యాబ్‌లో నేర్చుకుంటున్న విద్యార్థులు

భవిత కేంద్రాల్లో డిజిటల్ బోధన

యాప్‌లతో నిఘా

న్యూస్‌టుడే, దుత్తలూరు, ఉదయగిరి

భవిత కేంద్రాల్లో డిజిటల్ విధానంలో బోధిస్తున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ట్యాబ్‌లు అందించి ప్రత్యేక యాప్‌ల ద్వారా శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లు దుర్వినియోగం కాకుండా యాప్‌ల ద్వారా నిఘా పెడుతున్నారు. దీంతోపాటు ఉపాధ్యాయుల బోధన తీరు ఆన్‌లైన్‌లో నమోదయ్యేలా చూస్తున్నారు. విద్యార్థి ప్రగతిని ఎప్పటికపుడు ఉన్నతాధికారులు సమీక్షించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

మెరుగుపడుతున్న చదువు

జిల్లాలో 38 మండలాల్లో భవిత కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాల్లో విద్య అభ్యసిస్తున్న చిన్నారుల్లో వినికిడి సమస్య, కంటిచూపు సరిగా లేని 188 మంది చిన్నారులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. 98 మంది ఉపాధ్యాయులకు అందించారు. చిన్నారులు తమ సమస్యల్ని అధిగమించేలా ట్యాబ్‌ల్లో 32 యాప్‌లు పొందుపరిచారు. దివ్యాంగ చిన్నారులు చదువుతోపాటు సులువుగా పనులు చేసుకునేందుకు ఇవి ఊతమిస్తున్నాయి. దీంతో చదువులో చిన్నారులు మెరుగుపడుతున్నారు. డిజిటల్ విద్య ద్వారా వంద శాతం ఫలితాలు రావాలని ప్రభుత్వం కోరుకుంటోంది.

నిరంతర పరిశీలన

పెంచలయ్య, జిల్లా సహిత విద్య సీఎంవో

చిన్నారులకు అందించిన ట్యాబ్‌ల్లో గూగుల్ ఫ్యామిలీ లింక్ యాప్ ఉంటుంది. దీని ద్వారా భవిత కేంద్రాలు, బయట జరుగుతున్న బోధనపై నిరంతరం పరిశీలన ఉంటుంది. ఉపాధ్యాయులు బోధన, చిన్నారుల పనితీరు తదితర అంశాలను అధికారులు ఎప్పటికపుడు పరిశీలించవచ్చు. బోధకులకు కూడా శిక్షణ ఇచ్చాం. తాజాగా గూగుల్ ఫ్యామిలీ యాప్, ట్యాబ్‌ల వాడకంలో ఏర్పడుతున్న సాంకేతిక ఇబ్బందులపై కూడా అవగాహన కల్పించాం.

స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

బిట్రగుంట : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పించిన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం నెరవేర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జడ్పీ సీఈఓ కన్నమనాయుడు పేర్కొన్నారు. బుధవారం బోగోలు పంచాయతీ ఆవరణలో స్వర్ణాంధ్ర 2047 గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వనరులను ఉపయోగించుకుంటే వృద్ధిరేటు గణనీయంగా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారావు, ఈవోపీఆర్డీ జహీర్ గ్రామ సర్పంచి అనిత, తెదేపా మండల అధ్యక్షుడు ఎమ్.నాగేశ్వరావు, మహిళా నాయకురాలు అరుణ పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది' సద్వినియోగం చేసుకోవాలి

ఉదయగిరి : పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి సూచించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం సిబ్బందితో సమీక్షించారు. అధికారుల సూచనలు రైతులు పాటించాలన్నారు. ఏడీఏ చెన్నారెడ్డి, ఏఈవోలు సుధీర్, రాజశేఖర్ రెడ్డిపాల్గొన్నారు.

సమాచార స్రవంతి

నిమ్మకాయల ధరలు	
పొదలకూరు (కిలో..)	
పెద్దవి :	రూ. 55
చిన్నవి :	రూ. 75

బంగారం ధరలు	
గ్రాము ధర:	రూ.7,266
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.58,128
వెండి గ్రాము :	రూ.96.50

వెంకాబ్ కోళ్ల ధరలు	
బ్రాయిలర్ (రైతుధర)	124
రిటైల్	146
లేయర్	115
బ్రాయిలర్స్	212
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	242
లేయర్ మాంసం	195
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	134
లేయర్	115
బ్రాయిలర్స్	240
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	264
లేయర్ మాంసం	195

సమన్వయంతో కసుమూరు ఉరుసు నిర్వహిద్దాం : సోమిరెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : కసుమూరు గంధ ఉరుసుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆ మేరకు నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 29, 30, అక్టోబరు 1న జరిగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. కసుమూరు చెరువుకు వెంటనే నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా, సీసీ కెమెరాల ఏర్పాటు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, వైద్యశిబిరాల నిర్వహణ మెరుగుపరచడంతోపాటు బయోటాయ్‌లెట్లను ఏర్పాటు చేయాలన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

వైకాపా పాలనలో భారీ దోపిడీ

వెంకటాచలం: వైకాపా పాలనలో గ్రావెల్ అక్రమ తరలింపులు, సాగనీటి పనుల్లో భారీగా దోపిడీ జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ఎగువమిట్టలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు చెరువుల్లో 11లక్షల టన్నుల గ్రావెల్ అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్న కాకాణి, ప్రస్తుతం శ్మశానాలకు, పేదల ఇళ్లకు, రైతులు పొలాలకు మట్టి తోలుకుంటుంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పంట కాలువల్లో ఎలాంటి పనులు చేయకుండానే రూ.150 కోట్లు దోచుకున్నారని, ప్రస్తుతం కాలువలకు కొత్త రూపు తెస్తామన్నారు. తాము అక్రమ తరలింపులు చేయమని, ప్రజలు, రైతుల అవసరాలకు మట్టి తరలించుకునేందుకు సహకరిస్తామన్నారు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

తెదేపా పాలనలోనే అభివృద్ధి

కోవూరు, బుచ్చి, న్యూస్‌టుడే: న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంద రోజుల పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో బాగున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. మండలంలోని పడుగుపాడులో బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. తెదేపా నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి, మల్లారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. పార్టీలకతీతంగా లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కమిషనర్ లింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుచ్చి నగర పంచాయతీలోని 9, 10వ వార్డుల్లో సచివాలయ వార్డు సభలు జరిగాయి. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా పార్కులు, ఇతర ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్స్ కార్యక్రమాన్ని కమిషనర్ నిర్వహించారు.

గంధమహోత్సవ నిర్వహణపై సమీక్ష

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఏఎస్‌పేట దర్గా గంధమహోత్సవ నిర్వహణపై ఆర్డీవో మధులత అధికారులతో బుధవారం సమావేశమయ్యారు. భద్రత ఏర్పాట్లు భక్తులకు కల్పించే సౌకర్యాలపై చర్చించారు. ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. సీఐలు గంగాధర్, వేమారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు చుక్కల, అసైన్‌మెంట్ భూముల రికార్డులను పరిశీలన చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా!
(10 AM to 1 PM) కోవూరు : 80085 73987, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

చేజర్ల: సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ వేమారెడ్డి సూచించారు. అపరిచిత వ్యక్తుల సంచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతి భద్రతలు, సామాజిక పరిస్థితులపై అవగాహన కల్పించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



ప్రైవేటు ఆసుపత్రుల్లో తనిఖీ చేస్తున్న అధికారులు

పొదలకూరు, బుచ్చి, న్యూస్‌టుడే: వైద్యసేవలు సక్రమంగా అందాలని జిల్లా వైద్యాధికారి పెంచలయ్య తెలిపారు. బుచ్చి మండలంలోని జొన్నవాడ పీహెచ్‌సీ, చుట్టుపక్కల ప్రాంతాల్లో వైద్యసేవలను ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. వైద్యసిబ్బంది పనితీరు, రోగులను చూసే విధానం, పనివేళలు పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ● ప్రైవేట్ ఆసుపత్రుల్లో వినియోగించే స్కానింగ్ పరీక్షలు లింగ నిర్ధారణకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డివిజనల్ ప్రోగ్రాం అధికారి డాక్టరు దయాకర్ హెచ్చరించారు. బుధవారం పొదలకూరులోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లోని స్కానింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సీహెచ్‌సీ, వీఎస్సార్, ఆర్.ఆర్ ఆసుపత్రి, వాణి నర్సింగ్ హోమ్, కృష్ణ చైతన్య ఆసుపత్రుల్లోని స్కానింగ్ చేసిన దస్త్రాలను తనిఖీ చేశారు. ప్రతి నెలా రెండున జిల్లా వైద్యారోగ్య శాఖాధికారికి వివరాలు అందజేయాలన్నారు. తనిఖీల్లో జిల్లా మాస్ మీడియా అధికారి కనకరత్నం, ఆరోగ్య విస్తరణాధికారి కాంతయ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా నాయకులకు నోటీసులు

పొదలకూరు, న్యూస్‌టుడే: అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మీడియా సమావేశంపెట్టి దూషణలు చేసిన వైకాపా నాయకులు వాకాటి శ్రీనివాసులురెడ్డి, వి. గోపాల్‌రెడ్డిలకు బుధవారం నోటీసులిచ్చినట్లు ఎస్సై హనీఫ్ తెలిపారు. ఎమ్మెల్యే సోమిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నాయకులపై తెదేపా మండల అధ్యక్షులు మస్తాన్‌బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

మర్రిపాడు, న్యూస్‌టుడే: పొంగూరు రెవెన్యూలో భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం తెదేపా నాయకులు తహసీల్దారు స్వప్నకు వినతి పత్రం అందజేశారు. గత మూడు రోజులుగా ప్రభుత్వ భూములను చదును చేస్తూ పంటలు వేసేందుకు ఆక్రమణదారులు సిద్ధ పడుతున్నారన్నారు. తెదేపా నాయకులు రామచంద్రయ్య, శివ, గోపి, నాగరాజు తదితరులు ఫిర్యాదు చేశారు.

నిరీక్షణకు నీడ కరవు

బస్సులు వచ్చే వరకు ఎండలోనే పడిగాపులు

మారుమూల గ్రామాల నుంచి నిత్యం మండల కేంద్రాలు, పట్టణాలకు వెళ్లేందుకు బస్సుల కోసం ప్రధాన రహదారులు, కూడళ్ల వద్దనున్న ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు... ప్రధాన కూడళ్లు, మండల కేంద్రాల్లో బస్సు షెల్టర్లు లేక గంటల సేపు మండుటెండల్లో, వర్షాకాలంలో తడుస్తూ బస్సులు వచ్చే వరకు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.... పాఠశాలలకు, కళాశాలలకు వచ్చే విద్యార్థులు ఎక్కువ మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారు.. . కాసేపు కూర్చొనేందుకు సౌకర్యం లేక మహిళలు, వృద్ధులు, రోగులు ఇబ్బందులు పడుతున్నారు... కొన్ని బస్సు షెల్టర్లు మందుబాబులకు అడ్డాగా మారాయి. నిత్యం అధికారులు ఆ మార్గంలోనే రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోవడం లేదు. – న్యూస్‌టుడే, కోవూరు, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం), మనుబోలు

ఆత్మకూరు నియోజకవర్గంలో ఆరు మండలాలున్నాయి. మర్రిపాడు మండల పరిధిలోని కష్టాపురం, మర్రిపాడు సెంటర్లలో బస్సు షెల్టర్లు లేవు. ఆత్మకూరులోని నెల్లూరుపాళెంలో జాతీయ రహదారి కూడలి వద్ద రద్దీ ఎక్కువగా ఉన్నా ప్రయాణికులు రోడ్డుపై నిల్చోవాల్సిన దుస్థితి నెలకొంది. సంగం, ఏఎస్‌పేట మండల కేంద్రాల్లో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మండల కేంద్రాల నుంచి పట్టణం, జిల్లా కేంద్రానికి వెళ్లే రోగులు, వృద్ధులు, ఇతర అవసరాల కోసం చంటి పిల్లలతో వెళ్లే తల్లులు బస్సులొచ్చే వరకు నిల్చొనే ఉంటున్నారు.

కసుమూరు దర్గాకు వెళ్లేందుకు అవస్థలే.. : ప్రయాణికులకు నీడ కల్పించడంతో పాటు బస్సుల రాకపోకల వివరాలు నమోదు కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన బస్టాండ్లు నిరుపయోగంగా మారాయి. ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణ లోపం, సిబ్బంది నిర్లక్ష్యానికి బస్టాండు బస్సులు వెళ్లలేని దుస్థితి నెలకొంది. ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు, వెంకటాచలం మండలాల్లోని ప్రజలు నిత్యం జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తున్నారు. మనుబోలులోని బస్టాండు కొన్నేళ్ల నిరుపయోగంగా ఉంటూ ఆకతాయిలకు అడ్డాగా మారింది. మడమనూరు, వీరంపల్లి, అక్కంపేట, చెర్లోపల్లి, బండేపల్లి తదితరుల గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోల్లోనే ప్రయాణిస్తున్నారు. సర్వేపల్లి రోడ్డుపై ఎండలోనే ప్రయాణికులు వేచి ఉంటున్నారు. జాతీయ రహదారిపై మండుటెండలో నిల్చొని వాహనాల కోసం ఎదురుచూస్తుంటారు. కసుమూరు దర్గాకు వెళ్లేందుకు అడ్డ రోడ్డు వద్ద బస్సులు, ఇతర వాహనాల కోసం నిరీక్షిస్తున్నారు. పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అక్కడ బస్టాండ్లు లేకపోవడంతో ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారు.



మర్రిపాడు సెంటర్‌లో బస్సు కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

అలంకారప్రాయంగా బస్టాండు

కోవూరు నియోజకవర్గ కేంద్రంలోని బజారు కూడలిలో బస్టాండు వద్ద ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఒక దాత ప్రయాణికుల కోసం నిర్మించిన విశ్రాంతి నిలయం సమీపంలో మద్యం దుకాణం, గొలుసు దుకాణాలున్నాయి. మందు బాబులు ప్రయాణికుల విశ్రాంత నిలయంలో కూర్చుంటున్నారు. దీనిపై 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు మందు బాబులు కూర్చోకుండా ముళ్ల కంపను వేశారు. ప్రయాణికులు మాత్రం విధిలేక నడిరోడ్డులో బస్సుల కోసం వేచి ఉంటున్నారు. బజారు కూడలి నుంచి నిత్యం వేలాది మంది మహిళలు, విద్యార్థినులు, ఉద్యోగులు, కార్మికులు నెల్లూరు నగరానికి ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నారు. విశ్రాంతి నిలయం అందుబాటులో లేకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పందించి కోవూరు ప్రయాణికుల గోడు పట్టించుకొని విశ్రాంత ప్రాంగణం వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ ప్రయాణికుల విశ్రాంతి నిలయంలో పేరుకున్న వ్యర్థాలు కంపను తొలగిస్తామన్నారు.



కోవూరు బజారు కూడలిలో ఎండలో బస్సు కోసం వేచి ఉన్న మహిళలు

నిర్మాణం నిరుపయోగం

మండలంలోని సింగనపల్లిలో పాలవెల్లువలో భాగంగా నిర్మించిన బల్క్ మిల్క్ కేంద్రమిది. గ్రామీణ పాడి రైతుల నుంచి పాలు సేకరించే ఆశయంతో రూ.16.70 లక్షల వ్యయంతో చక్కటి భవన నిర్మాణం చేపట్టారు. నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా రైతులకు అందుబాటులోకి తీసుకురాకపోవడంతో ఇలా అలంకారప్రాయంగా మారింది.
– న్యూస్‌టుడే, మర్రిపాడు(ఆత్మకూరు గ్రామీణం)



వరద బాధితులకు విరాళం



వరద బాధితులను ఆదుకునేందుకు మండలంలోని చెన్నపల్లిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు మేము సైతం అంటూ ముందుకొచ్చారు. విజయవాడలో వరదలొచ్చి ఎంతో మంది నిరాశ్రయులైన వారికి తమ వంతు సాయంగా విద్యార్థులు విరాళాలు సేకరించారు. ప్రధానోపాధ్యాయుడు సాయిప్రసాద్ మాట్లాడుతూ చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో సాయం చేయాలనే ఆలోచన రావడం శుభపరిణామమన్నారు. ఉపాధ్యాయులు ఫణికుమార్, శ్రీనివాస్‌ప్రసాద్, మోహన్, రమణప్రసాద్, విద్యాధరి, వాణి, నళిని, భూదేవమ్మ పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు, మనుబోలు

పచ్చళ్ల తయారీలో శిక్షణ

అదాని ఫౌండేషన్ సీఎస్సార్ కార్యక్రమంలో భాగంగా కృష్ణపట్నం ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళలకు వివిధ విభాగాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇందులో భాగంగా పోర్టు పరిసర గ్రామాల మహిళా సంఘ సభ్యులకు బుధవారం పచ్చళ్ల తయారీలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.
– న్యూస్‌టుడే, ముత్తుకూరు



నాడు దుర్గంధం... నేడు పరిశుభ్రం



కోవూరు మండలం పాటూరులోని తిక్కన కాలనీలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై మండల అధికారులు స్పందించారు. తాగునీటి కొళాయిల చుట్టూ సిమెంట్ దిమ్మెలు నిర్మించారు. వృథా నీరు బయటకు పోకుండా ఇంకుడు గుంతలు నిర్మించడంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసుల ఇబ్బందులపై 'తిక్కన కాలనీలో సమస్యల మోత' శీర్షికతో కథనం ప్రచురితమవడంతో అధికారులు స్పందించి కొన్నింటిని పరిష్కరించారు. స్తంభాలకు వీధి దీపాలు ఏర్పాటు చేశారని స్థానికులు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

క్రీడలతో మానసిక వికాసం

క్రీడలతో శారీరక మానసిక వికాసం జరుగుతోందని సీఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం డీఎల్‌ఎన్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. జట్టుభావన, గెలుపోటములు సమిష్టిగా తీసుకొనే స్వభావం క్రీడలతో కలుగుతుందన్నారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం



చుక్కల భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు

మనుబోలు, న్యూస్‌టుడే: చుక్కల భూములు, ఇనాం భూములు, అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని డిప్యూటీ కలెక్టర్ హసీఫా పేర్కొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో బుధవారం రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 2003 సంవత్సరానికి ముందున్న భూములకు రిజిస్ట్రేషన్ 2023 చట్ట ప్రకారం చేసుకోవచ్చన్నారు. 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించామన్నారు. భూములపై విచారించి రిజిస్ట్రేషన్ హక్కులు కల్పిస్తామన్నారు. మండల పరిధిలోని 15 రెవెన్యూ గ్రామాల్లో 1878 సర్వే నంబర్లలో 2415.85 ఎకరాల ఫ్రీహోల్డ్ భూములు ఉన్నట్లుగా గుర్తించామన్నారు. గతేడాది భూముల జాబితాను ప్రభుత్వం పరిశీలించిందన్నారు. ప్రస్తుతం భూములను మరోసారి పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు సుబ్బయ్య, డీటీ బషీర్, వీఆర్వోలు నాగేశ్వరరావు, భగవాన్, వెంకయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత వ్యాపారులకు కుచ్చుటోపీ?

సంగం, న్యూస్‌టుడే: అధిక ధరలకు చీరలను కొనుగోలు చేస్తామంటూ నమ్మించి దాదాపుగా రూ.35 లక్షల విలువైన చీరలతో గుర్తుతెలియని దంపతులు ఉడాయించిన సంఘటన బుధవారం వెలుగు చూసింది. వివరాల మేరకు 15 రోజుల క్రితం గుర్తుతెలియని దంపతులు.. సంగంలోని పలువురు మాస్టర్ వీవర్ల వద్దకు వచ్చారు. అధిక ధరకు చీరలను కొనుగోలు చేస్తామని నమ్మించి చెక్కులు ఇచ్చారు. ఇద్దరు వ్యాపారుల నుంచి రూ.12 లక్షల చొప్పున, మరో ఇద్దరి వద్ద రూ.తొమ్మిది లక్షల విలువైన చీరలు సేకరించారు. అప్పటి నుంచి వారి వద్ద నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. తాము మోసపోయామని ఆవేదన చెందుతున్నారు. మరో వర్తకుడి ఇంటికెళ్లి ఏమార్చి రూ.రెండు లక్షల విలువైన చీరలతో ఉడాయించారు. ఏఎస్‌పేట మండలం చెర్లోయడవల్లిలో ఇదే తరహాలో రూ.40లక్షల విలువైన చీరలు సేకరించిన మాయగాళ్లు ఇప్పటికీ నగదు చెల్లించలేదని సమాచారం. దీనిపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

వెంకటగిరి నియోజకవర్గ సమాచారం

గుళికలు తిని యువకుడి ఆత్మహత్య

రాపూరు: మద్యానికి బానిసై గుళికలు తిని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ వెంకటరాజేశ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... మండలంలోని సైదాదుపల్లికి చెందిన పెంచల నరసయ్య(42) మద్యానికి బానిసయ్యారు. ఇంటి బాగోగులు పట్టించుకోకపోవడంతో కుటుంబ సభ్యులు వివాదం నెలకొంది. మనస్తాపానికి గురై మద్యం మత్తులో గుళికలు తిన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కాసేపటికే వైద్యం కోసం రాపూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మార్గమధ్యలోనే మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

నిషిద్ధ భూముల జాబితాపై సమీక్ష

సైదాపురం, న్యూస్‌టుడే: నిషిద్ధ భూముల జాబితాలోని భూములను జాబితా నుంచి తొలగించడంలో వచ్చే ఆక్షేపణలపై క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించాలని అటవీశాఖ అధికారిణి ఆసీఫా కోరారు. సైదాపురం రెవెన్యూ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ సిబ్బందితో ఆమె సమీక్షించారు. సైదాపురం మండలంలో దాదాపు 1850 ఎకరాల్లో నిషిద్ధ భూముల జాబితానుంచి తొలగించినట్లు తెలిపారు. దీనిపై వీఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు అందించాలని కోరారు. అనంతరం తొలగించిన సర్వేనంబర్లు, గ్రామాల వారీగా ఆయా గ్రామాల వీఆర్వోలతో చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు అనూరాధ, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

రాపూరు, న్యూస్‌టుడే: రెవెన్యూపరమైన సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తహసీల్దార్ లక్ష్మీనరసింహం పేర్కొన్నారు. ఆయన తిరుపతి కలెక్టరేట్ నుంచి బదిలీపై రాపూరు తహసీల్దార్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాపూరులో ఉన్న తహసీల్దార్ శ్యాంసుందర్‌రాజు కలువాయికి బదిలీ అయ్యారు.

వివిధ కోర్సులపై అవగాహన

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరులోని పీఆర్ఆర్ అండ్ వీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం 'టాలెంట్ బ్రిడ్జి' అకాడమీ నెల్లూరు వారు అవగాహన సదస్సు నిర్వహించారు. అకాడమీ ఎండీ శిరీషా ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎథికల్ హ్యాకింగ్ మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆరో సెమిస్టర్‌లో భాగంగా వివిధ కోర్సులు, వాటి కాల పరిమితిపై ఉద్యోగావకాశాలపై ప్రిన్సిపల్ డాక్టర్ సుజాత వివరించారు.

దోషులను శిక్షించాలని వినతి

పొదలకూరు, న్యూస్‌టుడే : తిరుమల పవిత్రను దెబ్బతీసే విధంగా లడ్డుప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారి కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతాపార్టీ నాయకులు బుధవారం పొదలకూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వీహెచ్‌పీ నాయకులు రాచపూటి ధనుంజరావు, సుబ్రహ్మణ్యంలు మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు శివకృష్ణకు వినతిపత్రం అందజేశారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

పొదలకూరు, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో తాగునీరు, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు దోమలు, అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. బుధవారం పొదలకూరు మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో వివిధ పథకాలపై సమీక్ష నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు నిర్మలమ్మ ఎంపీపీ సుబ్బరాయుడు, ఎంపీడీవో నగేష్‌కుమారి, అధికారులు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో భద్రతా ఏర్పాట్లు తప్పనిసరి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: బ్యాంకులు, ఏటీఎంల వద్ద భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఎస్పీ వేణుగోపాల్ అన్నారు. బుధవారం పట్టణంలోని బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకులు ఏటీఎంల వద్ద పరిసరప్రాంతాలు కనిపించేలా తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సీఐ గంగాధర్, ఎస్సై జిలానీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందిస్తాం

మనుబోలు, న్యూస్‌టుడే : రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని విద్యుత్తుశాఖ ఏఈ అనిల్‌కుమార్ తెలిపారు. పర్లపాడు తెదేపా నాయకుడు వెంకటేశ్వర్లునాయుడు పొట్టేళ్ల కాలువ సమీపంలో స్తంభాలు, తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, వర్షాలు కురిసినప్పుడు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

చికెన్ వ్యర్థాలు వినియోగించొద్దు

కొడవలూరు, బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: రైతులు నూతన శాస్త్రసాంకేతికతను వినియోగించుకోవాలని శాస్త్రవేత్తలు ఓబయ్య, పరమశివ తెలిపారు. కొడవలూరు మండలంలోని నార్తురాజుపాళెంలో ఏవో సీహెచ్ఎస్ లక్ష్మీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. బుచ్చి మండలంలోని పంచేడు, మినగల్లు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏవో సురేంద్రరెడ్డి నిర్వహించారు. నూతన వరి వంగడాలు, చేపల సాగు, చికెన్ వ్యర్థాల వినియోగంతో నష్టాలపై రైతులకు వివరించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



తిక్కవరంలో మహిళకు కరపత్రం అందిస్తున్న ధనుంజయరెడ్డి

మర్రిపాడు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎన్‌డీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ ధనుంజయరెడ్డి అన్నారు. బుధవారం తిక్కవరంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. నాయకులు జనార్దన్, నారాయణ, చంద్రబాబు, సుబ్బారావు, తహసీల్దారు స్వప్న, ఎంపీడీవో నాగమణి పాల్గొన్నారు.

ఉత్సాహంగా చెకుముకి ప్రతిభ పరీక్ష

కోవూరు, న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో చెకుముకి పరీక్ష బుధవారం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. కోవూరు, పాటూరు, గుమ్మళ్ల దిబ్బ, ఇనమడుగు, వేగూరు, లేగుంటపాడు, పోతిరెడ్డిపాళెం తదితర పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్లయ్య తెలిపారు. సుమారు 1500 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వైద్యాధికారి మృతి

చేజర్ల, న్యూస్‌టుడే: ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న చేజర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి గిరిష్ బుధవారం ఉదయం మృతి చెందారు. ఇటీవల విధులకు వచ్చే సమయంలో తన ఇంటి వద్ద జారి పడి కాలు విరగటంతో నెల్లూరులోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం రాత్రి పలు అవయవాలు విఫలమై తీవ్ర రక్తస్రావం జరగడంతో మృతిచెందారు. పీహెచ్‌సీ వైద్యులు మెహతాబ్, సిబ్బంది గిరిష్ సంతాపం తెలిపారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

పొదలకూరు, న్యూస్‌టుడే: రాంనగర్ ప్రాంతానికి చెందిన యువకుడు, చేజర్ల మండలం ఏటూరు కండ్రిక గ్రామానికి చెందిన యువతి ప్రేమ వివాహం చేసుకున్నారు. తమకు రక్షణ కల్పించాలంటూ 21న పోలీసులను ఆశ్రయించారు. ఎస్సై మహ్మద్ హనీఫ్ యువతి కుటుంబీకులతో మాట్లాడారు. యువతి కుటుంబ సభ్యులు, బంధువులు మంగళవారం రాత్రి పొదలకూరు యువకుడి ఇంటి వద్దకు రావడంతో వారు అప్రమత్తమై మళ్లీ పోలీసులను ఆశ్రయించారు. ఎస్సై యువతి కుటుంబ సభ్యులకు సర్దిచెప్పారు. గతంలో యువతి అదృశ్యమని చేజర్ల పోలీసులు కేసు నమోదు చేసిఉన్నట్లు ఎస్సై తెలిపారు.

మద్యం స్వాధీనం

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు ఎమ్మార్వో కాలనీలో మద్యం అక్రమంగా విక్రయిస్తున్న శ్రీనివాసులు ఇంట్లో తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై హనీఫ్ తెలిపారు. ఇంట్లో ఉన్న 28 మద్యం సీసాలతో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు.

పూడిక తొలగిస్తే మేలు..!

న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం



గుర్రపుడెక్కతో నిండిపోయిన గంగవరం డ్రెయిన్

వైకాపా అయిదేళ్ల పాలనలో కాలువల్లో కనీసం పూడిక తీయకపోవడంతో రైతులు చివరి ఆయకట్టుకు నీరందక ఇబ్బందులు పడ్డారు. కోవూరు మండలం వేగూరు డ్రెయిన్‌లో రెండేళ్ల క్రితం వర్షాలు పడి నీరు సకాలంలో బయటకు వెళ్లలేక వందల ఎకరాల్లో పంట మునిగింది. రెండేళ్ల క్రితం కోవూరుకు వరద వచ్చినపుడు కాలువలు సరిగా లేక నీరు గ్రామాల్లోకి రావడంతో కోవూరు, పడుగుపాడు, గంగవరంలో తీవ్ర నష్టం చేకూరింది. బుచ్చిలో చేపల గుంతలు, ఇందుకూరుపేటలో రొయ్యల గుంతలు మునిగి రైతులు లక్షల రూపాయలు నష్టపోయారు. పంట పండేందుకు రిజర్వాయర్ నుంచి నీరు చేరేందుకు సాగునీటి కాలువలు ఎంత అవసరమో వర్షాలు కురిసినపుడు నీరు బయటికెళ్లి వరద ముంపును నివారించేందుకు డ్రెయిన్లు అంతే అవసరం. పంటలు పండేందుకు రైతులు సొంత నిధులు ఖర్చుపెట్టి సాగునీటి కాలువలు పూడికలు తీయించి సాగుచేసుకుంటున్నారు. పూడిక తీయించే ఆర్థిక స్తోమత రైతుల వద్ద లేదు. గత వైకాపా ప్రభుత్వం మలిదేవి డ్రెయిన్‌ను తప్ప మరేదీ ఆధునికీకరణ గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. కోవూరు నియోజకవర్గంలో డ్రెయిన్లు గుర్రపు డెక్కతో నిండిపోయాయి. వర్షాలొస్తే రైతులను నిలువునా ముంచేలా ఉన్నాయి. రైతులు డ్రెయిన్లను శుభ్రం చేయించాలని వేడుకుంటున్నారు. ● కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పొక్లెయిన్ ఏర్పాటు చేసి సొంత నిధులతో కాలువల్లో పూడిక తీయిస్తున్నారు. ఇలా చేయడంతో పలు ప్రాంతాల్లో రైతులకు మేలు చేకూరుతుంది. అక్టోబరు, నవంబరులో నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని, ఈ లోగా పూడిక తీయిస్తే పంటలు సాగు చేసుకునే అవకాశముందని రైతులు చెబుతున్నారు.

నెల్లూరు

• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

స్వరనీరాజనంలో కళాకారులకు సత్కారం



కళాకారులను సత్కరిస్తున్న ఆర్డీవో మాలోలా తదితరులు

నెల్లూరు(సాంస్కృతికం): ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి పురస్కరించుకుని టౌన్‌హాల్‌లో జూనియర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనంలో బుధవారం సుస్వర నీరాజనం జరిగింది. గాయకులు ఆలపించిన బాలు గీతాలు అలరించాయి. బాలు చిత్రపటానికి ఆర్డీవో మాలోలా పూలమాలలేసి నివాళి అర్పించారు. సుస్వర రాజశేఖర్ ఆధ్వర్యంలో కళాకారులను సత్కరించారు. మహేశ్వరి మెడికల్స్ నిర్వాహకులు ప్రదీప్, కళా పోషకులు కలువకూరి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: న్యాయవాదులు చట్టానికి జరిగిన సవరణలను వ్యతిరేకిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం విధులను బహిష్కరించారు. జిల్లా కోర్టు ఆవరణలో చేపట్టిన ఆందోళనలో బార్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ఉమామహేశ్వర్, ఎమ్.సుందరయ్య మాట్లాడారు. గురువారం, శుక్రవారం కూడా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

రథం తగలబెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

నెల్లూరు(బృందావనం): అనంతపురంలో రాముల వారి రథాన్ని తగలబెట్టిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకువాలని భాజపా సీనియర్ నాయకుడు మిడతల రమేష్ కోరారు. నగరంలోని మూలాపేటలో బుధవారం భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. నాయకులు అల్లూరు నాగేంద్రసింగ్, కృష్ణవేణి, నరేష్‌కుమార్ యాదవ్, వీర రాఘవులు పాల్గొన్నారు.

ప్రధాన మార్గాల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తాం: కమిషనర్

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: స్థానిక ప్రధాన మార్గాల్లో సౌకర్యాలు మెరుగుపరిచి.. సౌకర్యవంతంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ సూర్యతేజ ఆర్అండ్‌బీ, ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌సెంటరులో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్వాడిపాళెం కూడలి నుంచి డైకస్‌రోడ్డు సెంటరు వరకు జరగనున్న నూతన రోడ్డు నిర్మాణ పనుల్లో సుందరీకరణకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ, నగరపాలక సంస్థ ఎస్ఈలు గంగాధర్, సంపత్‌కుమార్, ఈఈలు సంజయ్, శేషగిరిరావు, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

టిడ్కో గృహ సముదాయాల్లో ప్రత్యేక పారిశుద్ధ్యం

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: స్థానిక వెంకటేశ్వరపురంలోని టిడ్కో గృహ సముదాయాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ పనులను చేపట్టాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. బుధవారం ఏపీటిడ్కో సంస్థ ప్రతినిధులు, ఇంజినీరింగ్ విభాగం, పారిశుద్ధ్య విభాగం అధికారులతో కలిసి టిడ్కో గృహ సముదాయాన్ని పరిశీలించారు. ప్రాంగణంలో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. భగత్‌సింగ్‌కాలనీ ప్రాంతంలో మురుగునీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సమీపంలోని మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎస్ఈ సంపత్‌కుమార్, ఆరోగ్యాధికారి డాక్టర్ చైతన్య, అధికారులు పాల్గొన్నారు.



గృహ సముదాయాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ సూర్యతేజ

వీధికుక్కల నియంత్రణకు నిరంతరం చర్యలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు నిరంతరం కఠిన చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ పొట్లూరి స్రవంతి తెలిపారు. బుధవారం పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలోని వెటర్నరీ విభాగాన్ని పరిశీలించారు. సమస్యలపై హెల్ప్‌లైన్ నంబరుకు, స్థానిక సచివాలయాల్లోని శానిటేషన్ కార్యదర్శులకు, నగరపాలకసంస్థ కార్యాలయంలో నేరుగా సంప్రదించాలన్నారు. ఆరోగ్యాధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు మదన్‌మోహన్, శానిటరీ సూపర్ వైజర్ సురేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతుల మాటున మట్టి దోపిడీ!

గోతులుగా మారుతున్న చెరువులు



కలివెలపాళెం చెరువులో భారీ గోతులు

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. అనుమతులను గోరంత తీసుకుని.. చెరువంతా యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా భారీ యంత్రాలతో తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. మట్టి తవ్వకాలకు అడ్డూఅదుపు లేకుండా పోతున్నా.. అధికారులు ప్రశ్నించే ధైర్యం చేయడం లేదు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రకృతి సంపదను దోచుకుంటున్నారు.

ప్రైవేటు లేఅవుట్లకు తరలింపు: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పరిధిలోని కలివెలపాళెం, ధనలక్ష్మీపురం చెరువుల్లో మట్టి మాఫియా భారీగా తవ్వకాలు చేపడతోంది. పగలు రాత్రి తేడా లేకుండా పొక్లెయిన్లతో తవ్వి లారీలు, టిప్పర్లలో ప్రైవేటు లేఅవుట్లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చెరువుల్లో మట్టి తవ్వకానికి అనుమతి తీసుకునే నిబంధనల మేరకు 3 అడుగుల మాత్రమే తవ్వాల్సి ఉంది. కానీ, 15 నుంచి 20 అడుగులు గోతులు పెడుతున్నారు. నెల్లూరు చెరువులోనూ భారీగా మట్టిని తవ్వి సమీపంలోని పొట్టేపాళెం రోడ్డులోని లేఅవుట్లకు తరలించారు. కలివెలపాళెం, ధనలక్ష్మీపురం చెరువుల్లో తవ్విన మట్టిని జాతీయ రహదారి, అల్లీపురం, కనుపర్తిపాడు తదితర ప్రాంతాల్లో కొత్తగా వెలిసిన లేఅవుట్లకు ఒక్కో లారీ మట్టి రూ.12 వేలకు విక్రయించి భారీగా ఆర్జిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల అండదండలు ఉండటంతో అధికారులు తనిఖీలు చేయడం లేదు. కొందరు నిరుపేద రైతులు చెరువులను పొలాలుగా చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆ పొలాల్లో నుంచి భారీ టిప్పర్లు, లారీలు మట్టితో వెళ్తుండటంతో పంట వేసుకునేందుకు పనికి రాకుండా పోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నా.. మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్, సెబ్ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

పరిశీలించి.. చర్యలు తీసుకుంటాం

- శ్రీనివాసకుమార్, జిల్లా భూగర్భ గనులశాఖ అధికారి

నెల్లూరు రూరల్‌లోని చెరువుల్లో తవ్వకాలు పరిశీలిస్తాం. నిబంధనలకు విరుద్ధంగా భారీగా గుంతలు తీస్తుండటం.. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటాం.

ఇష్టమొచ్చినట్లు తవ్వకాలు!

సాధారణంగా చెరువుల్లో మట్టి తవ్వకాలకు రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ శాఖల అనుమతులు తీసుకోవాలి. అధికారులు నిర్దేశించిన స్థలంలోనే మట్టిని తవ్వాల్సి ఉంటుంది. అయితే, మట్టి మాఫియాకు ఇవేమీ పట్టడం లేదు. చెరువుల్లో భారీ గోతులను తవ్వి మట్టిని తరలిస్తున్నారు. ఎకరాకు అనుమతి తీసుకుని అయిదు ఎకరాల వరకు ఇష్టమొచ్చినట్లు తవ్వుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చెరువుల్లో తవ్వకాలపై ప్రస్తుతం తమకు అనుమతులు ఉన్నాయని, అధికారులు, నేతలకు డబ్బులు ఇచ్చి తవ్వుకుంటున్నట్లు బహిరంగంగానే చెబుతున్నారు. 20 అడుగుల మేర తీసిన గోతుల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే దాడులకు దిగుతున్నారని వాపోతున్నారు.

వరద బాధితుల సహాయార్థం రూ.లక్ష విరాళం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: పొగతోటలోని సమత నర్సింగ్‌హోం డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు, డాక్టర్ సుజాతమ్మ విజయవాడ వరద బాధితులకు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ విరాళం చెక్కును రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణకు అందజేశారు.



5 దశాబ్దాలకు ఆత్మీయ కలయిక



పూర్వ విద్యార్థుల సమావేశం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: వారంతా ఎప్పుడో 5దశాబ్దాల క్రితం చదువుకున్నారు. వృత్తిరీత్యా వివిధ దేశాలు, రాష్ట్రాల్లో స్థిరపడ్డారు. బుధవారం ఒక్కచోట చేరి తీపి గుర్తులను నెమరేసుకున్నారు. 1968-69 మధ్య కాలంలో కోటలోని ఏవీకేఆర్ జడ్పీ హైస్కూలులో చదువుకున్న వీరు నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆత్మీయంగా కలుసుకున్నారు. పూర్వ విద్యార్థులు చిన్నారెడ్డి, పుట్ట నారాయణ, సంధానిబాషా, చంద్రశేఖర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా యువజనోత్సవాలు





జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో నృత్యం చేస్తున్న యువతి.. పాటలు పాడుతున్న కళాకారులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: యువజన సంక్షేమశాఖ, సెట్నెల్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్నెల్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆర్‌కే యతిరాజ్ మాట్లాడుతూ యువతలో దాగిన ప్రతిభను వెలికితీసే దిశలో భాగంగా ఈ యువజనోత్సవాలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నిర్వహిస్తున్నారన్నారు. అన్ని కేటగిరీల్లో 245 మంది పాల్గొని వారి ప్రతిభను నిరూపించుకున్నారని వివరించారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజనశాఖ అధికారి మహేంద్ర, డీకే కళాశాల ప్రిన్సిపల్ కె.రమణరావు, సంగీత కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

నెల్లూరు(నేర విభాగం): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి సహచరులు ఆర్థిక సాయం చేశారు. మూడో మైలుకు చెందిన వైఎస్ఎం కృష్ణ 2009 బ్యాచ్ కానిస్టేబుల్. ఆయన ఇందుకూరుపేటలో పనిచేస్తూ గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సహచార సిబ్బంది రూ.1.77 లక్షల నగదును కృష్ణ తల్లిదండ్రులకు అందజేశారు. కానిస్టేబుళ్లు మస్తాన్, అరుణ్, సంతోష్, సురేష్, శివ, అల్లాబక్షు, మస్తాన్ పాల్గొన్నారు.

'చేనేత' ఓటరు జాబితా తయారీకి ఆదేశం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): జిల్లాలో చేనేత సహకార సంఘ ఓటరు తయారు చేయాలని జిల్లా సహకార శాఖాధికారి గురప్ప సూచించారు. జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయంలో పర్సన్‌ఇన్‌ఛార్జులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేత సహాయ సంచాలకులు వరప్రసాద్ పాల్గొన్నారు.

సర్వీస్ కోటా యథావిధిగా కొనసాగించాలి



మాట్లాడుతున్న ఏపీ హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): పీహెచ్‌సీ వైద్యాధికారుల న్యాయమైన డిమాండ్ పీజీ ఇన్ సర్వీస్ కోటాను యథావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు తెలిపారు. నెల్లూరులో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవో 85 వల్ల సర్వీస్ కోటాలో గతంలో ఉన్న 50శాతం ఉన్న నాన్ క్లినికల్స్ -30శాతానికి తగ్గించడం, 30 శాతం ఉన్న వాటిని 15శాతానికి తగ్గించడం ద్వారా కష్టపడి సేవలు అందించిన వైద్యులకు పీజీలో అవకాశం రాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మెడికల్ ఆఫీసర్స్‌కు ఇన్ సర్వీస్ కోటా యథావిధిగా కొనసాగించాలన్నారు. వైద్యులకు టైం బౌండ్ ప్రమోషన్స్ కల్పించాలన్నారు. నాయకులు కమల్‌కిరణ్ పాల్గొన్నారు.

వైద్యాధికారి మృతి బాధాకరం: చేజర్ల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ గిరీష్ మృతి బాధాకరమని ఏపీ హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి కమల్‌కిరణ్ ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

లడ్డూ కలుషితంపై నిరసన

నెల్లూరు(సాంస్కృతికం): తితిదే శ్రీవారి లడ్డూ ప్రసాదం కలుషితం చేసిన సంఘటనపై విరాట్‌నగర్‌లోని విశ్వబ్రాహ్మణ సంఘం, వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం భక్తబృందం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మణిఆచారి, రమేష్‌కుమార్‌ఆచారి, శ్రీహరిఆచారి, జనార్దన్‌ఆచారి, దండపాణి సురేష్ ఆచారి, బల్లవోలు రమణయ్యఆచారి పాల్గొన్నారు.

నెల్లూరు(వేదాయపాలెం): లడ్డూ కల్తీకి కారకుడైన మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని జనసేన నాయకులు కోరారు. ఈ విషయంపై బుధవారం రాత్రి స్థానిక వీఆర్సీ సెంటరు నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. నాయకులు మల్లికార్జునయాదవ్, కిషోర్, సుజయ్‌బాబు, షేక్ ఆలియా, జమీర్, కృష్ణారెడ్డి, రవి, నాగరత్నమ్మ, కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ పాలన అస్తవ్యస్తం: శైలజానాథ్



కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆందోళన

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: సూపర్‌సిక్స్ హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను నిట్టనిలువునా మోసం చేస్తోందని పీసీసీ మాజీ అధ్యక్షుడు ఎస్.శైలజానాథ్ ఆరోపించారు. డీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు బుధవారం ధాలీ బజావో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలప్పుడు చేసిన వాగ్దానాలు అమలు చేయలేక.. సీఎం చంద్రబాబునాయుడు గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి అంబటి రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా కూటమి ప్రభుత్వం పాలన చేస్తోందని విమర్శించారు. నాయకులు ఫయాజ్, శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, గౌస్‌బాషా, మల్లి కిశోర్‌రెడ్డి, అల్లావుద్దీన్, సుధీర్, హుస్సేన్‌బాషా పాల్గొన్నారు.

యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: యువత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని ఇండియన్ టెక్స్‌టైల్స్ జనరల్ సెక్రటరీ చంద్రిక ఛటర్జీ ఆకాంక్షించారు. నగరంలోని బీఎం కన్వెన్షన్ హాల్‌లో బుధవారం సమర్ పథకం, స్కిల్ కౌన్సిల్ కార్యక్రమం నిర్వహించారు. హ్యాండ్‌లూమ్స్ ఏడీ వరప్రసాద్, అమిత్‌కుమార్, ఆనుజ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఏటీఎం కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేయండి: నగర డీఎస్పీ

నెల్లూరు(నేర విభాగం): ఏటీఎం కేంద్రాల వద్ద భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని నగర డీఎస్పీ డి.శ్రీనివాసరెడ్డి సూచించారు. వేదాయపాలెం పోలీసుస్టేషన్ పరిధిలోని బ్యాంకర్లతో స్టేషన్‌లో డీఎస్పీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏటీఎం కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, అలారమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వేదాయపాలెం ఇన్‌స్పెక్టర్ ఆర్ఎస్ కిశోర్‌కుమార్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమిస్తే చర్యలు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: రోడ్లను ఆక్రమించి దుకాణాలు నిర్వహిస్తే ఇక నుంచి చర్యలు తప్పవని చిన్నబజారు ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు బుధవారం హెచ్చరించారు. స్టేషన్ పరిధిలోని ఆచారివీధి, పెద్దబజారులోని చికెన్ విక్రయ దుకాణాలు రోడ్లపైకి చొచ్చుకురావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం వాటిల్లుతోందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: బీవీనగర్ ప్రాంతం జీవీఆర్ఆర్ కళాశాలకు ఎదురుగా వేదాయపాళెం వెళ్లే మార్గంలో సాధన స్కూల్ రోడ్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. -స్థానిక మహిళ

సమాధానం: బాలాజీనగర్ ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డుపై నిత్యం మురుగునీరు పారుతూ రాకపోకల సమయంలో ఇబ్బందికరంగా ఉంది. -శ్రీనివాస్

-న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

? మనుమసిద్ధినగర్‌లో డ్రైనేజీలు పూడికతో నిండిపోయాయి. మురుగునీరు నిలిచి దుర్గంధం వస్తోంది. -శ్రీనివాసాచారి

✓ డ్రైనేజీల్లో పూడికలు తీయిస్తాం.
- డాక్టర్ చైతన్య, ఆరోగ్యాధికారి

? టక్కేమిట్టలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వృద్ధులు, చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. - సుదర్శనమ్మ

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం.
- డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి
- న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలక సంస్థ)

తెరపై ఈనాడు

ఎం-1 సినిమాస్- స్క్రీన్1.. మత్తువదలరా-2, స్క్రీన్3.. సరిపోదా శనివారం, స్పైస్‌సినిమాస్(ఎంజీబీ మాల్)- స్క్రీన్1.. సరిపోదా శనివారం, స్క్రీన్2.. ట్రాన్స్‌ఫార్మర్స్ వన్ 3డి, స్క్రీన్3.. జర్నీ, యుద్రా, స్క్రీన్4.. మత్తువదలరా-2, స్క్రీన్5.. బొమ్మరిల్లు, రెయిన్‌సినిమాస్-స్క్రీన్1.. ట్రాన్స్‌ఫార్మర్స్ వన్ 3డి, స్క్రీన్2.. మత్తువదలరా2, స్క్రీన్3.. మన్యంధీరుడు, యుద్రా, స్క్రీన్4.. వందకోట్లు, హైడ్ అండ్ సీక్, సిరిమల్లీ ఫ్లెక్స్.. స్క్రీన్2.. మత్తువదలరా-2, స్క్రీన్3.. కళింగ.

ప్రకటన

నా కక్షిదారులు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నేలటూరు రాధాకృష్ణ తండ్రి నేలటూరు రామ మనోహర్ గారి వద్ద నుండి కొనుగోలు చేయుటకుగాను విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు. నేలటూరు రాధాకృష్ణ తాతగారైన నేలటూరు శౌరిరాజన్ గారు లోగా తేది 02-09-1976 దిన డాక్యుమెంట్ నెం. 2244/1976 రు మరియు లోగా తేది 25-02-1981 న డాక్యుమెంటు నెం. 619/1981 రు గా గల రెండు వేర్వేరు రిజిస్ట్రరు విక్రయ పత్రముల ద్వారా ప్లాటు నెం. 14 & 15 ర్లు లోని ఆస్తిని కొనుగోలు చేసి వారి స్వాధీనానుభవములో ఉండినదనియు తదుపరి సదరు నేలటూరు శౌరిరాజన్ గారు వారి ఆస్తులను గురించి లోగా తేది 25-04-2005 దిన వ్రాసిన అన్ రిజిష్టర్డ్ వీలునామా ద్వారా వారి కుమారుడైన నేలటూరు రామ్ మనోహర్ గారికి చెంది వారి స్వాధీనానుభవములో ఉంటూ ఉన్నదనియు తదుపరి సదరు నేలటూరు రామ్ మనోహర్ పై ఆస్తిలో నుండి ప్లాట్ నెం. 14 లో ఉత్తర పార్శ్వం 36 అంకణముల 30 చ॥అ॥ల స్థలాన్ని ఇతరులకు విక్రయించి మిగిలిన దిగువ షెడ్యూలు ఆస్తిని సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుకొనుచున్నారనియు అది మొదలు దిగువ షెడ్యూలు ఆస్తి నేలటూరు రామ్ మనోహర్ గారి స్వాధీనానుభవములో ఉండి, వారు సర్వ హక్కులతో అనుభవించుకొనుచున్నారనియు, ఇట్లుండుటలో సదరు తేది 25-04-2005 ది గల వీలునామా రిజిష్ట్రరు కానందున నేలటూరు శౌరి రాజన్ గారి ఇతర వారసులు మరియు వారి కుమారుడైన నేలటూరు రామ్ మనోహర్ గారలు కలసి తేది 09-09-2024 దిన డాక్యుమెంటు నెం. 6288/2024 రు గా రిజిష్ట్రరు కాబడిన శెటిల్‌మెంటు పత్రము ద్వారా నేలటూరు రాధకృష్ణ, తండ్రి నేలటూరు రామ్ మనోహర్ గారికి దిగువ షెడ్యూలు ఆస్తిని చెందజేసినారనియు అప్పటి నుండి దిగువ షెడ్యూలు ఆస్తిని నేలటూరు రాధకృష్ణ గారు స్వాధీనము పొంది వారు సర్వసంపూర్ణ హక్కులతో అనుభవించుకొనుచున్నారనియు తెలుపుచున్నారు.

కావున దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ ఎట్టి ఛార్జీలు కానీ, ఆడుమానములు కానీ, హక్కులు కానీ మరి ఏ ఇతరములైన అధికారములు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 15 దినముల లోగా దిగువ అడ్రస్సుకు వ్రాతమూలకమైన ఆధారములతో తెలియజేయవలసినదిగా కోరడమైనది. పై గడువు లోపల ఎట్టి అభ్యంతరములు రాని యెడల నా కక్షిదారులు దిగువ షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేసెదరు. తదుపరి వచ్చు అభ్యంతరములు నా కక్షిదారుల్ని బద్దగించవు.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, స్టోన్‌హౌస్‌పేట స॥రి॥ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, నెల్లూరు టిట్-2, సర్వే నెం. 595 & 596 ర్లు, లక్ష్మీనగర్, ప్లాటు నెం. 14 &15 ర్లు, 54 అంకణముల స్థలము అందులోని మిద్దె యింటికి హద్దులు.
తూర్పు : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : స్వయంపాకుల శ్రీనివాసులు గారి స్వంత ప్రహరీ గోడ, పడమర : శ్రీ సాయికృష్ణ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ వారి నెం.9 రు ప్లాటు స్థలం వెంబడి ఈ షెడ్యూలు ఆస్తి యొక్క స్వంత ప్రహరీ గోడ. ఉత్తరం : చక్కిరాల రాజశేఖర్ గారి ఇల్లు స్థలం వెంబడి ఈ షెడ్యూలు ఆస్తి యొక్క స్వంత ప్రహరీ గోడ.

యస్. శ్రీనివాసమూర్తి, B.A. B.L., అడ్వకేట్,
16/1085, ట్రంకురోడ్డు, నెల్లూరు.